మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని నాల్కల్ మండలం వడ్డీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత సర్పంచ్ ఆదిల్ పటేల్, కాంగ్రెస్ నాయకులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావును గురువారం రాత్రి ఆయన నివాసంలో కలిసి.. మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మౌలిక సంస్థ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, బీఆర్ఎస్ న్యాల్కల్ మండల మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మజీద్, సర్పంచ్ మాజీ సర్పంచ్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట 1





నవతెలంగాణ

శనివారం 12 ఆగస్టు 2023

ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు

రైతులకు అధిక ఆదాయానిస్తున్న 'అంతర' సాగు

- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- 10 ఎకరాల ఆయిల్‌పామ్ సాగులో అరటిని అంతర పంటగా సాగు చేస్తున్న రైతు వ్యవసాయ క్షేత్రం పరిశీలన
- ఆదర్శరైతు లక్ష్మణ్‌కు శాలువాతో సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటల ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ మండలం అక్కారం గ్రామ సమీపంలో 10 ఎకరాల ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా అరటిని పండిస్తున్న రైతు లక్ష్మణ్‌కు చెందిన పామాయిల్ తోటను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె.పాటిల్, ప్రజా ప్రతినిధులు ఉద్యానవనశాఖ అధికారులతో కలిసి మంత్రి శుక్రవారం పరిశీలించారు. ఆయిల్ పామ్ తోటను ఎప్పుడు వేసింది అడిగి తెలుసుకున్నారు. వాటిని ఆరోగ్యంగా పెంచుటకు చేస్తున్న సాగు పద్ధతి, అంతరపంటగా అరటి పంటను సాగు చేస్తున్న తీరు.. అంతరపంటతో అదనంగా పొందే ఆదాయం గురించి రైతు లక్ష్మన్‌ను అడిగి తెలుసుకొన్నారు. ఆయిల్‌పామ్ సాగు మాత్రమే కాకుండా అంతరపంటను పండిస్తూ మంచి ఆదాయం పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్న రైతు లక్ష్మణ్ దంపతులను అభినందిస్తూ వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగు రైతులకు అత్యంత లాభదాయకన్నారు. అయితే ఆయిల్ పామ్ సాగు చేస్తే.. నాలుగేండ్ల తర్వాత ఆదాయం వస్తదని.. చాలామంది అపోహ పడుతుంటారని.. కానీ ఆయిల్‌పామ్ తోట పెట్టిన మొదటి సంవత్సరం నుంచే అంతర పంటలను పండించడం ద్వారా అధికంగా లాభం పొందవచ్చని.. ఇందుకు లక్ష్మణ్ చేస్తున్న సాగు ఓ ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. జిల్లాలో ఇప్పటికే 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటల సాగు జరుగుతున్నదన్నారు. ఈ సంవత్సరం మరో 10000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటలను పండించేందుకు అధికారులను ఆదేశించామన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రిప్పు మరియు ఎరువులను ఫ్రీగా అందిస్తున్నామన్నారు. అలాగే పంట వేసిన దగ్గర నుండి ప్రతిక్షణం ఉద్యానవన వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో మొక్క ఆరోగ్యాంగా ఎదిగేందుకు అవసరమైన సూచనలు సలహాలు అందిస్తూనే ఉంటారన్నారు. ఆయిల్ పామ్ పంట ఎదిగిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతం వస్తున్నట్టుగానే ప్రతి నెల ఆయిల్ పామ్ గెలలను తెంపడం ద్వారా రైతులకు ఆదాయం వస్తుందన్నారు. ఇప్పటివరకు కూరగాయల తోటలు, పండ్ల తోటలలో మాత్రమే కోతులు పడి ఆయా పంటలను నష్టపరిచేవని.. కానీ ఈ మధ్య నంగునూరు మండలంలోని దర్గపల్లిలో వరినారును కూడా పీకేస్తూ నష్టపరుస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేసినట్టు గుర్తు చేశారు. కానీ ఆయిల్ ఫామ్ తోట్లకు కోతులు, పందులతో ఎలాంటి ఇబ్బంది ఉండదరన్నారు. పండిన పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లాలోనే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కూడా ఏర్పాటు చేసి.. పండించిన పంటను ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ వారే కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. పంట పొలాల నుండి ఫ్యాక్టరీ వరకు ఆయిల్ పామ్ పంటను రవాణా చేయడానికి అయ్యే రవాణా ఖర్చును ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ వారే భరిస్తారన్నారు. నంగునూరు మండలం నర్మెట్టాలో ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ద్వారా రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి టెండరింగ్ పూర్తయిందన్నారు. ఒక సంవత్సరంలోగా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి ఆయిల్ ఫామ్ షీడ్స్ క్రషింగ్ కూడా ప్రారంభమవుతుందన్నారు.



ఈ సంవత్సరం జిల్లాలో మరో 10 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నందున ప్రజా ప్రతినిధులు వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు జిలాలోని రైతులతో లక్ష్మణ్ ఆయిల్ ఫామ్ తోటలో ఎక్స్ ప్లోజర్ విజిట్ నిర్వహించి ఆయిల్ పామ్ తోటల సాగుతో కలిగే లాభాల గురించి రైతులకు వివరించాలన్నారు. 5 ఎకరాలకు పై భూమిని కలిగి ఉండి ఇప్పటికీ ఆయిల్ పామ్ పంటలను సాగు చేయని రైతులతో సాగు చేయించాలని జిల్లా కలెక్టంను వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రివెంట ఎఫ్డిసి చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తదితరులు ఉన్నారు.



సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ సంగారెడ్డి మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ సందీప్ తండ్రి ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయం తెల్సుకున్న టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ శుక్రవారం ఇర్గిపల్లిలోని సందీప్ ఇంటికెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని.. తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు చక్రపాణి, పట్టణ అధ్య క్షులు ఆర్ వెంకటేశ్వర్లు, నాగరాజ్, రఘు, జలెందర్, విష్ణు, తదితరులున్నారు.



ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు స్థల పరిశీలన

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ మయూరినగర్ కాలనీలో గల తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ భూమిలో నూతనంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం మంజూరైంది. అయితే భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్‌లు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. వైద్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికా రులతో స్థలాన్ని పరిశీలించారు. వారితో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పరమేష్ యాదవ్, రాజు గౌడ్, ఆర్ఐ శ్రీకాంత్, పెద్ద రాజు, బల్ల నర్సింగ్, రాములు యాదవ్, కైతలాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఖేడ్ మండలంలోని హంగిర్గ(కె) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో ఉప సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ తుకమ్మ, నాయకులు సంజీవ్, సుక్కు, దేవిదాస్, ప్రకాష్, మనోహర్, అర్జున్, జైరాజ్, యేశు ,రాజుతో పాటు పలువురు ఉన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



మహమ్మద్ యూసుఫ్‌ను సన్మానించిన నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

ముస్లింల పవిత్ర స్థలం ఉమ్రా యాత్రకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ యూసుఫ్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై.నరోత్తం శాలువా, పులమాలతో శుక్రవారం ఘనంగా సన్మానిం చారు. హజ్ యాత్రకు అవకాశం లభించని వారు ఉమ్రా యాత్ర కు వెళ్తారని.. అలాంటి పవిత్రమైన యాత్రకు వెళ్లే అదృష్టం రావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమ ంలో నాయకులు సయ్యద్ మసూద్ హుస్సేన్, జనార్ధన్ రెడ్డి, మల్లికార్జున్, మహ్మద్ షరీఫ్, ఎస్.గోపాల్, చెంగల్ జైపాల్, సునీల్ కుమార్, మహబూబ్ గోరి, షా రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కుష్టు వ్యాధి నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్ తెలిపా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లా డీఎంహెచ్వో ఆదేశాలనుసారం.. కుష్టు వ్యాధి పరిశీలన, అవగాహన, ఇతరత్రా ఆరోగ్య సంబంధిత అంశాలపై ఇంటింటికి సమాచారాన్ని అందజేస్తూ కార్యక్రమాలు ఉంటాయ న్నారు. ఈనెల 16వ తేదీ నుండి 31 వరకు నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది బృందాలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఇతరత్రా వైద్య సిబ్బంది పాల్గొని అవగాహన కల్పిస్తారన్నారు. ఈ సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు

వట్‌పల్లి తహసీల్దారుగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-వట్‌పల్లి



వట్‌పల్లి నూతన తాహసిల్దారుగా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన రాధాబాయ్ పదోన్నతిపై వెళ్లడంతో.. మూడు నెలలుగా తాసిల్దార్ కుర్చీ ఖాళీగానే ఉన్నది. దీంతో డిప్యూటీ తహసీల్దార్‌పైనే పనిభారం మొత్తం పడింది. ఎట్టకేలకు మూడు నెలలు తర్వాత రెగ్యులర్ తహసీల్దారును నియమించడంతో డిప్యూటీ తాసిల్దార్ ఊపిరి పీల్చుకున్నాడు.

అనుమానాస్పదంగా వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-పటాన్‌చెరు

అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామకృష్ణ, సుధారాణి(28) దంపతులు పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్‌లో నివాసముంటున్నారు. సుధారాణి కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య కారణాలతో బాధపడుతున్నది. కాగా శుక్రవారం ఉదయం భర్త డ్యూటీకి వెళ్ళగానే.. బెడ్ రూంలో ఫ్యానుకు తన చున్నీతో ఉరేసుకొని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి అన్నయ్య సాయి మోహన్ ఫిర్యాదు మేరకు ఎస్సై నాగలక్ష్మి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'ఆసరా'లో రూ.16 కోత..

- బీపీఎంలపై వెంటనే చర్య తీసుకోవాలి
- ఎన్పీఆర్డీ అధ్వర్యంలో పోస్టల్ సూపరింటెండెంట్‌కు వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆసరా పింఛన్లలో రూ.16 కోత విధిస్తున్న బీపీఎంలను వెంటనే సస్పెండ్ చేయాలని, సంగారెడ్డి జిల్లాలో పోస్ట్ ఆఫీస్ ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్న బీపీఎంలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని అనేక గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఇతర ఆసరా పెన్షన్ లబ్ధిదారులు పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా పెన్షన్లు తీసుకుంటున్నారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం 2019 జూలై నుంచి వికలాంగులకు రూ.3016, ఇతర పింఛన్ లబ్ధిదారులకు 2016 ఇస్తున్నదన్నారు. కానీ సంగారెడ్డి జిల్లాలో అనేక గ్రామాల్లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రూ.3వేలు, రూ.2వేలు మాత్రమే ఇచ్చి.. మిగిలిన రూ.16 ఇవ్వడం లేదన్నారు. ఎందుకు ఇవ్వడంలేదని వత్తిడి చేస్తే కొన్ని గ్రామాల్లో రూ.10 మాత్రమే ఇస్తున్నారన్నారు. రూ.16 ఇవ్వకుండా ఆసరా లబ్దారులను మోసం చేస్తున్న బీపీఎంలపై చర్య తీసుకోవాలని కోరారు. 2019 నుంచి రూ.16 ఇవ్వని వారిని సస్పెండ్ చేయాలన్నారు. వారి నుండి రూ.16 రికవరీ చేసి ఆసరా లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చప్టా, హంగిర్గ, అనంతసాగర్, జగన్నతుర్, భనపుర్, తుర్కల్లి, శివంపెట, కలేర్ కంది,దుడగొండ, కులబ్ గుర్ గ్రామాలతోపాటు జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఆసరా పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. వాటిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేండ్ల నుంచి ఆసరా పింఛన్లలో కోత విధించిన వారి నుంచి రికవరీ చేసి చెల్లించాలని డిమాండ్ చేశారు.కాగా సంగారెడ్డి జిల్లాలో ఆసరా పింఛన్లలో రూ.16 కోత విధిస్తున్న విషయం పై సమగ్ర విచారణ జరిపిస్తామని పోస్టల్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ నిరసనలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.మాణిక్, జిల్లా అధ్యక్షులు టి.గోపాల్, జిల్లా కార్యదర్శి ఎం.బసవరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మన్నె పోచయ్య, జయలక్ష్మి నాగయ్య, నర్సింలు, జిల్లా నాయకులు రామ చందర్, కిష్టయ్య అంజప్ప, సత్యనారాయణ, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు పటాన్‌చెరుకు మంత్రి హరీశ్‌రావు రాక

- బీసీ బందు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్న మంత్రి



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శనివారం పటాన్చెరులో పర్యటిం చనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం కులవృత్తుల పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ బందు పథకం ద్వారా ఎంపికైన మొదటి విడత లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన 108, 102 వాహనాలను ప్రారంభిస్తారన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భేల్‌లో సీఐటీయూనే గెలిపించండి

- కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య



నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్(బీహెచ్ఈఎల్)లో నేడు(శనివారం) జరగనున్న కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. సీఐటీయూను గెలిపించడం ద్వారనే బిహెచ్ఈఎల్ కార్మికుల సమస్య లన్నీ పరిష్కారం అవుతాయన్నారు. సీఐటీయూ అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో అధికారం ఉన్నచోట ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకున్నదన్నారు. సీఐటీయూ లేని చోట మాత్రమే ఆ సంస్థలను పాలకులు ప్రయివేటు పరం చేశారన్నారు. అందుకే బిహెచ్ఈఎల్ కార్మికులంతా ఈసారి కొత్త శ్రీకారం చుట్టాలని అన్నారు. అనేక ఏండ్ల నుంచి అధికారంలో ఉన్న ఇతర కార్మిక సంఘాలు కార్మికులకు కొత్త హక్కులు ఏం సాధించలేదన్నారు. యజమాన్యానికి కార్మికుల సౌకర్యాలను తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కంపెనీల్లో అనేక కొత్త, కొత్త సౌకర్యాలు అమలు చేపిస్తున్న సంఘం సీఐటీయూ మాత్రమే అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా అనేక సౌకర్యాలు సాధించిందన్నారు. కొత్త రిక్రూమెంట్ భేల్‌లో జరగ డం లేదన్నారు. టౌన్షిప్‌లో ఉన్న కార్మికుల సమ స్యల పరిష్కారానికి, వీధిలైట్లు, మురికీ కాలువలు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్, స్కూలు అన్ని సమస్యలు పరిష్కారం కోసం సీఐటీయూ కృషి చేస్తుందన్నారు. కార్మికుల అందరికీ హౌసింగ్ సొసైటీ కోసం కృషి చేస్తామన్నారు. కాబట్టి కార్మికులందరూ సీఐటీయూనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పెంటయ్య, ప్రధాన కార్యదర్శి భాషా, నాయకులు శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, నగేష్, ప్రభాకర్, వీరస్ రావు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు కోసం సర్పంచ్ ఇంటి ఎదుట ధర్నా



నవతెలంగాణ-జోగిపేట

దళితబంధు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని అన్నాసాగర్ గ్రామ సర్పంచ్ పోచయ్య ఇంటిఎదుట గ్రామానికి చెందిన దళితులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గ్రామంలో సుమారుగా 70 కుటుంబాలు ఉండగా.. కేవలం ఎనిమిది మందిని మాత్రమే దళితబంధుకు అర్హులుగా గుర్తించారన్నారు. సర్పంచ్ సోదరుడికి దళితబంధును కేటాయించి.. తమకు ఎందుకు ఇవ్వరని సర్పంచ్‌ను నిలదీశారు. అసలైన అర్హులందరికీ దళిత బంధును కేటాయించాలని ఇటీవలే మంత్రి హరీశ్‌రావు, స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వద్దకు వెళ్లి విన్నవించి నట్టు తెలిపారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని.. తమకు కూడా దళితబంధును కేటాయించాలని డిమాండ్ చేశారు. కాగా సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరి ష్కరిస్తానని సర్పంచ్ సర్దిచెప్పడంతో ధర్నాను విరమించారు.

అర్బన్‌హెల్త్ ఏఎన్ఎంలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని.. లేనియెడల ఈనెల 16 నుంచి సమ్మె చేస్తామని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడు తూ.. రాష్ట్ర వ్యాప్తంగా అర్బన్ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న ఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి.. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఎంపి(ఎఫ్) పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ 2/2023ను జారీ చేసిందన్నారు. అయితే 1,520 పోస్టుల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని, కాంట్రాక్ట్ సర్వీసెస్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 20 మార్కులు సర్వీస్ వెయిటేజి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మిగిలిన 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించిందన్నారు. వయస్సు పరిమితి 44 ఏండ్లు.. ఎస్సీ, ఎస్టి, బిసి తదితరులకు అదనంగా 5 ఏండ్ల సడలింపు ఇచ్చారన్నారు. అయితే నోటిఫికేషన్ ప్రకారం 49 ఏండ్లు దాటిన వారు దరఖాస్తు చేసుకోవడానికి కూడా అర్హులు కారన్నారు. ఇటువంటి నిబంధనలతో కాంట్రాక్ట్ సర్వీసులోని 2వ ఏఎన్ఎం, ఇసి ఏఎన్ఎం, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, హెచ్‌ఐర్లా ఏఎన్ఎంల పేరిట పనిచేస్తున్న సుమారు 5 వేల మందికి అన్యాయం జరుగుతుందనారు. వారందరూ గత 20 ఏండ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారన్నారు. వారిందరినీ యథావిథిగా ఖాళీ పోస్టుల్లో సీనియారిటీ ప్రకారం రెగ్యులర్ చేయడం వల్ల న్యాయం జరుగుతుంన్నారు. గతంలో వీరంతా డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్, మెరిట్ ప్రకారం ఎంపికై పని చేస్తున్నారన్నారు. అలాంటి వారిని మళ్ళీ పరీక్ష రాయమనడం సరికాదన్నారు. ఇప్పటికే చాలా మందికి ఏజ్ బార్ అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మాధవి, శ్యామల, సంపూర్ణ, స్వరూప, రాధిక, విజయ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు షాకిచ్చిన సొంతపార్టీ కార్యకర్తలు

- సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపికలో అన్యాయం జరుగుతున్నదంటూ ఆవేదన
- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దిష్టిబొమ్మలు దహనం



నవతెలంగాణ-కొమురవెల్లి

అధికార బీఆర్ఎస్‌కు సొంతపార్టీకి చెందిన కార్యకర్తలే షాక్ ఇచ్చారు. సంక్షేమ పథకాల కోసం లబ్దిదారుల ఎంపికలో మండల స్థాయి నాయకులే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ గ్రామ స్థాయి కార్యకర్తలు ఆరోపించారు. దీంతో అర్హులకు అన్యాయం జరుగుతున్నదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మండల నాయకుల తీరును నిరసిస్తూ సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిజమైన నిరుపేద అర్హులను కాదని.. గ్రామ నాయకుల, కార్యకర్తల ప్రమేయం లేకుండా మండల నాయకులే ఇష్టారీతిన అనర్హులను గుర్తిస్తున్నారని ఆరోపించారు. దీంతో దళితులకు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. మండల నాయకుల వైఖరిని నిరసిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కేసీఆర్, ముత్తిరెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. 'బీఆర్ఎస్ మోసపూరిత పార్టీ అని.. కేవలం మాటలకే పరిమితం అయింది' అంటూ ఆరోపించారు.



ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

సీసీఎల్ఏలో పేరుకుపోయిన ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ సీసీఎల్ఏ ఆఫీసు వద్ద అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సీసీఎల్ఏ అధికారులు ప్రతి రోజు అందుబాటులో ఉండాలన్నారు. ధరణి సమస్యలు పరిష్కారానికి రైతులు పదులసార్లు కార్యాలయం చుట్టూ, మీసేవాల చుట్టూ తిరుగుతున్నారన్నారు.రెండు, మూడు సార్లు దరఖాస్తులు పెట్టుకుంటున్నారన్నారు. దరఖాస్తు చేసినప్పుడల్లా రూ.1300 నుంచి రూ.2000 రూపాయలకు ఖర్చు అవుతున్నదన్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లాలో అసైన్డ్ రైతులకు కొత్త పట్టా పాస్‌బుక్‌లు ఇవ్వాలన్నారు. వక్ఫ్‌భూములకు కూడా పాస్ బుక్‌లు అందక ఇబ్బందులు పడుతున్నారని.. వారికి కూడా పాస్‌బుక్కులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు ఎండి సర్దార్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో సోలిపేట రహస్య సమావేశం



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

సిద్ది పేట జిల్లాలోని ఓ ప్రయివేటు ఫంక్షన్‌హాల్లో దుబ్బాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు సతీష్‌రెడ్డిలు శుక్రవారం రహస్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. దీంతో దుబ్బాక బీఆర్ఎస్‌లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని నాల్కల్ మండలం వడ్డీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత సర్పంచ్ ఆదిల్ పటేల్, కాంగ్రెస్ నాయకులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావును గురువారం రాత్రి ఆయన నివాసంలో కలిసి.. మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మౌలిక సంస్థ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, బీఆర్ఎస్ న్యాల్కల్ మండల మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మజీద్, సర్పంచ్ మాజీ సర్పంచ్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ సంగారెడ్డి మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ సందీప్ తండ్రి ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయం తెల్సుకున్న టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ శుక్రవారం ఇర్గిపల్లిలోని సందీప్ ఇంటికెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని.. తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు చక్రపాణి, పట్టణ అధ్య క్షులు ఆర్ వెంకటేశ్వర్లు, నాగరాజ్, రఘు, జలెందర్, విష్ణు, తదితరులున్నారు.



ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు స్థల పరిశీలన

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ మయూరినగర్ కాలనీలో గల తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ భూమిలో నూతనంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం మంజూరైంది. అయితే భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్‌లు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. వైద్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికా రులతో స్థలాన్ని పరిశీలించారు. వారితో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పరమేష్ యాదవ్, రాజు గౌడ్, ఆర్ఐ శ్రీకాంత్, పెద్ద రాజు, బల్ల నర్సింగ్, రాములు యాదవ్, కైతలాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఖేడ్ మండలంలోని హంగిర్గ(కె) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో ఉప సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ తుకమ్మ, నాయకులు సంజీవ్, సుక్కు, దేవిదాస్, ప్రకాష్, మనోహర్, అర్జున్, జైరాజ్, యేశు ,రాజుతో పాటు పలువురు ఉన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.




మహమ్మద్ యూసుఫ్‌ను సన్మానించిన నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

ముస్లింల పవిత్ర స్థలం ఉమ్రా యాత్రకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ యూసుఫ్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై.నరోత్తం శాలువా, పూలమాలతో శుక్రవారం ఘనంగా సన్మానిం చారు. హజ్ యాత్రకు అవకాశం లభించని వారు ఉమ్రా యాత్ర కు వెళ్తారని.. అలాంటి పవిత్రమైన యాత్రకు వెళ్లే అదృష్టం రావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమ ంలో నాయకులు సయ్యద్ మసూద్ హుస్సేన్, జనార్దన్ రెడ్డి, మల్లికార్జున్, మహ్మద్ షరీఫ్, ఎస్.గోపాల్, చెంగల్ జైపాల్, సునీల్ కుమార్, మహబూబ్ గోరి, షా రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కుష్టు వ్యాధి నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్ తెలిపా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లా డీఎంహెచ్వో ఆదేశాలనుసారం.. కుష్టు వ్యాధి పరిశీలన, అవగాహన, ఇతరత్రా ఆరోగ్య సంబంధిత అంశాలపై ఇంటింటికి సమాచారాన్ని అందజేస్తూ కార్యక్రమాలు ఉంటాయ న్నారు. ఈనెల 16వ తేదీ నుండి 31 వరకు నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది బృందాలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఇతరత్రా వైద్య సిబ్బంది పాల్గొని అవగాహన కల్పిస్తారన్నారు. ఈ సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు

వట్‌పల్లి తహసీల్దారుగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-వట్‌పల్లి



వట్‌పల్లి నూతన తాహసిల్దారుగా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన రాధాబాయ్ పదోన్నతిపై వెళ్లడంతో.. మూడు నెలలుగా తాసిల్దార్ కుర్చీ ఖాళీగానే ఉన్నది. దీంతో డిప్యూటీ తహసీల్దార్‌పైనే పనిభారం మొత్తం పడింది. ఎట్టకేలకు మూడు నెలలు తర్వాత రెగ్యులర్ తహసీల్దారును నియమించడంతో డిప్యూటీ తాసిల్దార్ ఊపిరి పీల్చుకున్నాడు.

అనుమానాస్పదంగా వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-పటాన్‌చెరు

అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగ ర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామకృష్ణ, సుధారాణి(28) దంపతులు పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్‌లో నివాసముంటున్నారు. సుధారాణి కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య కారణాలతో బాధపడుతున్నది. కాగా శుక్రవారం ఉదయం భర్త డ్యూటీకి వెళ్ళగానే.. బెడ్ రూంలో ఫ్యానుకు తన చున్నీతో ఉరేసుకొని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి అన్నయ్య సాయి మోహన్ ఫిర్యాదు మేరకు ఎస్సై నాగలక్ష్మి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు

రైతులకు అధిక ఆదాయానిస్తున్న 'అంతర' సాగు

- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- 10 ఎకరాల ఆయిల్‌పామ్ సాగులో అరటిని అంతర పంటగా సాగు చేస్తున్న రైతు వ్యవసాయ క్షేత్రం పరిశీలన
- ఆదర్శరైతు లక్ష్మణ్‌కు శాలువాతో సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటల ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ మండలం అక్కారం గ్రామ సమీపంలో 10 ఎకరాల ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా అరటిని పండిస్తున్న రైతు లక్ష్మణ్‌కు చెందిన పామాయిల్ తోటను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె.పాటిల్, ప్రజా ప్రతినిధులు ఉద్యానవనశాఖ అధికారులతో కలిసి మంత్రి శుక్రవారం పరిశీలించారు. ఆయిల్ పామ్ తోటను ఎప్పుడు వేసింది అడిగి తెలుసుకున్నారు. వాటిని ఆరోగ్యంగా పెంచుటకు చేస్తున్న సాగు పద్ధతి, అంతరపంటగా అరటి పంటను సాగు చేస్తున్న తీరు.. అంతరపంటతో అదనంగా పొందే ఆదాయం గురించి రైతు లక్ష్మన్‌ను అడిగి తెలుసుకొన్నారు. ఆయిల్‌పామ్ సాగు మాత్రమే కాకుండా అంతరపంటను పండిస్తూ మంచి ఆదాయం పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్న రైతు లక్ష్మణ్ దంపతులను అభినందిస్తూ వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగు రైతులకు అత్యంత లాభదాయకన్నారు. అయితే ఆయిల్ పామ్ సాగు చేస్తే.. నాలుగేండ్ల తర్వాత ఆదాయం వస్తదని.. చాలామంది అపోహ పడుతుంటారని.. కానీ ఆయిల్‌పామ్ తోట పెట్టిన మొదటి సంవత్సరం నుంచే అంతర పంటలను పండించడం ద్వారా అధికంగా లాభం పొందవచ్చని.. ఇందుకు లక్ష్మణ్ చేస్తున్న సాగు ఓ ఉధాహరణగా చెప్పవచ్చు అన్నారు. జిల్లాలో ఇప్పటికే 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటల సాగు జరుగుతున్నదన్నారు. ఈ సంవత్సరం మరో 10000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటలను పండించేందుకు అధికారులను ఆదేశించామన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రిప్పు మరియు ఎరువులను ఫ్రీగా అందిస్తున్నామన్నారు. అలాగే పంట వేసిన దగ్గర నుండి ప్రతిక్షణం ఉద్యానవన వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో మొక్క ఆరోగ్యాంగా ఎదిగేందుకు అవసరమైన సూచనలు సలహాలు అందిస్తూనే ఉంటారన్నారు. ఆయిల్ పామ్ పంట ఎదిగిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతం వస్తున్నట్టుగానే ప్రతి నెల ఆయిల్ పామ్ గెలలను తెంపడం ద్వారా రైతులకు ఆదాయం వస్తుందన్నారు. ఇప్పటివరకు కూరగాయల తోటలు, పండ్ల తోటలలో మాత్రమే కోతులు పడి ఆయా పంటలను నష్టపరిచేవని.. కానీ ఈ మధ్య నంగునూరు మండలంలోని దర్గపల్లిలో వరినారును కూడా పీకేస్తూ నష్టపరుస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేసినట్టు గుర్తు చేశారు. కానీ ఆయిల్ ఫామ్ తోట్లకు కోతులు, పందులతో ఎలాంటి ఇబ్బంది ఉండదరన్నారు. పండిన పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లాలోనే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కూడా ఏర్పాటు చేసి.. పండించిన పంటను ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ వారే కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. పంట పొలాల నుండి ఫ్యాక్టరీ వరకు ఆయిల్ పామ్ పంటను రవాణా చేయడానికి అయ్యే రవాణా ఖర్చును ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ వారే భరిస్తారన్నారు. నంగునూరు మండలం నర్మెట్టాలో ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ద్వారా రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి టెండరింగ్ పూర్తయిందన్నారు. ఒక సంవత్సరంలోగా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి ఆయిల్ ఫామ్ సీడ్స్ క్రషింగ్ కూడా ప్రారంభమవుతుందన్నారు.



ఈ సంవత్సరం జిల్లాలో మరో 10 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నందున ప్రజా ప్రతినిధులు వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు జిల్లాలోని రైతులతో లక్ష్మణ్ ఆయిల్ ఫామ్ తోటలో ఎక్స్ ప్లోజర్ విజిట్ నిర్వహించి ఆయిల్ పామ్ తోటల సాగుతో కలిగే లాభాల గురించి రైతులకు వివరించాలన్నారు. 5 ఎకరాలకు పై భూమిని కలిగి ఉండి ఇప్పటికీ ఆయిల్ పామ్ పంటలను సాగు చేయని రైతులతో సాగు చేయించాలని జిల్లా కలెక్టర్‌ను వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రివెంట ఎఫ్డీసి చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తదితరులు ఉన్నారు.

'ఆసరా'లో రూ.16 కోత..

- బీపీఎంలపై వెంటనే చర్య తీసుకోవాలి
- ఎన్పీఆర్డీ అధ్వర్యంలో పోస్టల్ సూపరింటెండెంట్‌కు వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆసరా పింఛన్లలో రూ.16 కోత విధిస్తున్న బీపీఎంలను వెంటనే సస్పెండ్ చేయాలని, సంగారెడ్డి జిల్లాలో పోస్ట్ ఆఫీస్ ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్న బీపీఎంలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని అనేక గ్రామాల్లో వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఇతర ఆసరా పెన్షన్ లబ్దిదారులు పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా పెన్షన్లు తీసుకుంటున్నారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం 2019 జూలై నుంచి వికలాంగులకు రూ.3016, ఇతర పింఛన్ లబ్దిదారులకు 2016 ఇస్తున్నదన్నారు. కానీ సంగారెడ్డి జిల్లాలో అనేక గ్రామాల్లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రూ.3వేలు, రూ.2వేలు మాత్రమే ఇచ్చి.. మిగిలిన రూ.16 ఇవ్వడం లేదన్నారు. ఎందుకు ఇవ్వడంలేదని వత్తిడి చేస్తే కొన్ని గ్రామాల్లో రూ.10 మాత్రమే ఇస్తున్నారన్నారు. రూ.16 ఇవ్వకుండా ఆసరా లబ్దారులను మోసం చేస్తున్న బీపీఎంలపై చర్య తీసుకోవాలని కోరారు. 2019 నుంచి రూ.16 ఇవ్వని వారిని సస్పెండ్ చేయాలన్నారు.



వారి నుండి రూ.16 రికవరీ చేసి ఆసరా లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చప్టా, హంగిర్గ, అనంతసాగర్, జగన్నతుర్ఫ, భనపుర్, తుర్కల్లి, శివంపెట, కలేర్ కంది,దుడగొండ, కులబ్ గుర్ గ్రామాలతోపాటు జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఆసరా పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. వాటిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేండ్ల నుంచి ఆసరా పింఛన్లలో కోత విధించిన వారి నుంచి రికవరీ చేసి చెల్లించాలని డిమాండ్ చేశారు.కాగా సంగారెడ్డి జిల్లాలో ఆసరా పింఛన్లలో రూ.16 కోత విధిస్తున్న విషయం పై సమగ్ర విచారణ జరిపిస్తామని పోస్టల్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ నిరసనలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.మాణిక్, జిల్లా అధ్యక్షులు టి.గోపాల్, జిల్లా కార్యదర్శి ఎం.బసవరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మన్నె పోచయ్య, జయలక్ష్మి, నాగయ్య, నర్సింలు, జిల్లా నాయకులు రామ చందర్, కిష్టయ్య, అంజప్ప, సత్యనారాయణ, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు పటాన్‌చెరుకు మంత్రి హరీశ్‌రావు రాక

- బీసీ బంధు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్న మంత్రి

నవతెలంగాణ-పటాన్‌చెరు



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శనివారం పటాన్చెరులో పర్యటిం చనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం కులవృత్తుల పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం ద్వారా ఎంపికైన మొదటి విడత లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన 108, 102 వాహనాలను ప్రారంభిస్తారన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భెల్‌లో సీఐటీయూనే గెలిపించండి

- కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య

నవతెలంగాణ-రామచంద్రాపురం



భెల్(బీహెచ్ఈఎల్)లో నేడు(శనివారం) జరగనున్న కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. సీఐటీయూను గెలిపించడం ద్వారనే బిహెచ్ఈఎల్ కార్మికుల సమస్య లన్నీ పరిష్కారం అవుతాయన్నారు. సీఐటీయూ అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో అధికారం ఉన్నచోట ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకున్నద న్నారు. సీఐటీయూ లేని చోట మాత్రమే ఆ సంస్థలను పాలకులు ప్రయివేటు పరం చేశారన్నారు. అందుకే బిహెచ్ఈఎల్ కార్మికులంతా ఈసారి కొత్త శ్రీకారం చుట్టాలని అన్నారు. అనేక ఏండ్ల నుంచి అధికారంలో ఉన్న ఇతర కార్మిక సంఘాలు కార్మికులకు కొత్త హక్కులు ఏం సాధించలేదన్నారు. యజమాన్యానికి కార్మికుల సౌకర్యాలను తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కంపెనీల్లో అనేక కొత్త, కొత్త సౌకర్యాలు అమలు చేపిస్తున్న సంఘం సీఐటీయూ మాత్రమే అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా అనేక సౌకర్యాలు సాధించిందన్నారు. కొత్త రిక్రూమెంట్ భెల్‌లో జరగ డంలేదన్నారు. టౌన్షిప్‌లో ఉన్న కార్మికుల సమ స్యల పరిష్కారానికి, వీధిలైట్లు, మురికీ కాలువలు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్, స్కూలు అన్ని సమస్యలు పరిష్కారం కోసం సీఐటీయూ కృషి చేస్తుందన్నారు. కార్మికుల అందరికీ హౌసింగ్ సొసైటీ కోసం కృషి చేస్తామన్నారు. కాబట్టి కార్మికులందరూ సీఐటీయూనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పెంటయ్య, ప్రధాన కార్యదర్శి భాషా, నాయకులు శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, నగేష్, ప్రభాకర్, వీరన్ రావు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు కోసం సర్పంచ్ ఇంటి ఎదుట ధర్నా



నవతెలంగాణ-జోగిపేట

దళితబంధు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని అన్నాసాగర్ గ్రామ సర్పంచ్ పోచయ్య ఇంటిఎదుట గ్రామానికి చెందిన దళితులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గ్రామంలో సుమారుగా 70 కుటుంబాలు ఉండగా.. కేవలం ఎనిమిది మందిని మాత్రమే దళితబంధుకు అర్హులుగా గుర్తించారన్నారు. సర్పంచ్ సోదరుడికి దళితబంధును కేటాయించి.. తమకు ఎందుకు ఇవ్వరని సర్పంచ్‌ను నిలదీశారు. అసలైన అర్హులందరికీ దళిత బంధును కేటాయించాలని ఇటీవలే మంత్రి హరీశ్‌రావు, స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వద్దకు వెళ్లి విన్నవించి నట్టు తెలిపారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని.. తమకు కూడా దళితబంధును కేటాయించాలని డిమాండ్ చేశారు. కాగా సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరి ష్కరిస్తానని సర్పంచ్ సర్దిచెప్పడంతో ధర్నాను విరమించారు.

అర్బన్‌హెల్త్ ఏఎన్‌ఎంలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని.. లేనియెడల ఈనెల 16 నుంచి సమ్మె చేస్తామని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడు తూ.. రాష్ట్ర వ్యాప్తంగా అర్బన్ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న ఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి.. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఎంపి(ఎఫ్) పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ 2/2023ను జారీ చేసిందన్నారు. అయితే 1,520 పోస్టుల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని, కాంట్రాక్ట్ సర్వీసెస్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 20 మార్కులు సర్వీస్ వెయిటేజి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మిగిలిన 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించిందన్నారు. వయస్సు పరిమితి 44 ఏండ్లు.. ఎస్సీ, ఎస్టి, బిసి తదితరులకు అదనంగా 5 ఏండ్ల సడలింపు ఇచ్చారన్నారు. అయితే నోటిఫికేషన్ ప్రకారం 49 ఏండ్లు దాటిన వారు దరఖాస్తు చేసుకోవడానికి కూడా అర్హులు కారన్నారు. ఇటువంటి నిబంధనలతో కాంట్రాక్ట్ సర్వీసులోని 2వ ఏఎన్ఎం, ఇసి ఏఎన్ఎం, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, హెచ్‌ఐర్లా ఏఎన్ఎంల పేరిట పనిచేస్తున్న సుమారు 5 వేల మందికి అన్యాయం జరుగుతుందనారు. వారందరూ గత 20 ఏండ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారన్నారు. వారిందరినీ యథావిధిగా ఖాళీ పోస్టుల్లో సీనియారిటీ ప్రకారం రెగ్యులర్ చేయడం వల్ల న్యాయం జరుగుతుంన్నారు. గతంలో వీరంతా డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్, మెరిట్ ప్రకారం ఎంపికై పని చేస్తున్నారన్నారు. అలాంటి వారిని మళ్ళీ పరీక్ష రాయమనడం సరికాదన్నారు. ఇప్పటికే చాలా మందికి ఏజ్ బార్ అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మాధవి, శ్యామల, సంపూర్ణ, స్వరూప, రాధిక, విజయ, తదితరులు పాల్గొన్నారు.



ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

సీసీఎల్‌ఏలో పేరుకుపోయిన ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ సీసీఎల్ఏ ఆఫీసు వద్ద అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సీసీఎల్ఏ అధికారులు ప్రతి రోజు అందుబాటులో ఉండాలన్నారు. ధరణి సమస్యలు పరిష్కారానికి రైతులు పదులసార్లు కార్యాలయం చుట్టూ, మీసేవాల చుట్టూ తిరుగుతున్నారన్నారు.రెండు, మూడు సార్లు దరఖాస్తులు పెట్టుకుంటున్నారన్నారు. దరఖాస్తు చేసినప్పుడల్లా రూ.1300 నుంచి రూ.2000 రూపాయలకు ఖర్చు అవుతున్నదన్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లాలో అసైన్డ్ రైతులకు కొత్త పట్టా పాస్‌బుక్‌లు ఇవ్వాలన్నారు. వక్ఫ్‌భూములకు కూడా పాస్‌బుక్‌లు అందక ఇబ్బందులు పడుతున్నారని.. వారికి కూడా పాస్‌బుక్కులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు ఎండి సర్దార్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు షాకిచ్చిన సొంతపార్టీ కార్యకర్తలు

- సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపికలో అన్యాయం జరుగుతున్నదంటూ ఆవేదన
- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ-కొమురవెల్లి

అధికార బీఆర్ఎస్‌కు సొంతపార్టీకి చెందిన కార్యకర్తలే షాక్ ఇచ్చారు. సంక్షేమ పథకాల కోసం లబ్దిదారుల ఎంపికలో మండల స్థాయి నాయకులే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ గ్రామ స్థాయి కార్యకర్తలు ఆరోపించారు. దీంతో అర్హులకు అన్యాయం జరుగుతున్న దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మండల నాయకుల తీరును నిరసిస్తూ సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిజమైన నిరుపేద అర్హులను కాదని.. గ్రామ నాయకుల, కార్యకర్తల ప్రమేయం లేకుండా మండల నాయకులే ఇష్టారీతిన అనర్హులను గుర్తిస్తున్నారని ఆరోపించారు. దీంతో దళితులకు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. మండల నాయకుల వైఖరిని నిరసిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కేసీఆర్, ముత్తిరెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. 'బీఆర్ఎస్ మోసపూరిత పార్టీ అని.. కేవలం మాటలకే పరిమితం అయింది' అంటూ ఆరోపించారు.



సిద్దిపేటలో సోలిపేట రహస్య సమావేశం



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

సిద్దిపేట జిల్లాలోని ఓ ప్రయివేటు ఫంక్షన్‌హాల్లో దుబ్బాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు సతీష్‌రెడ్డిలు శుక్రవారం రహస్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. దీంతో దుబ్బాక బీఆర్ఎస్‌లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

- ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ పిహెచ్‌సీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ గ్రేడ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని జహీరాబాద్ శాసనసభ్యులు కే మాణిక్‌రావుకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మాణిక్‌రావును కలిసిన ఏఎన్ఎంలు.. తాము నియమించబడిన తేదీ నుంచి నేటి వరకు కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో తమ కుటుంబ పోషణ భారంగా మారుతున్నదని.. కనుక ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందిం చిన ఎమ్మెల్యే..ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పోలీస్ బ్యాండ్ ట్రైనింగ్‌లో వెంకటయ్యకు ద్వితీయస్థానం

అభినందించిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ఏర్పాటు చేసిన బ్యాండ్ శిక్షణలో సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరుపున వెంకటయ్య, కృష్ణ హెూమ్ గార్డ్‌లు పాల్గొన్నారు. ఫైనల్ పరీక్షలో వెంకటయ్య (హెచ్.జి) ట్రంపెట్ వాయించడంలో ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంకటయ్యను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ జనార్ధన్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, రామారావు పాల్గొన్నారు.



వై.నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

న్యాల్‌కల్ మండలంలోని గుంజేట్టి గ్రామ యువకులు శ్రీనివాస్, బాల్‌రాజ్, కె.జైపాల్, సీమాన్, ఝరాసంగం మండలం వనంపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ బాగన్నా తదితరులు బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి నరోత్తం ఆహ్వానించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవేలి క్రిష్ణా, జగన్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ సాయిజ్యోతి నగర్‌లో సుమారు రూ.12 లక్షలతో వేస్తున్న సీసీరోడ్డు పనులకు కార్పోరేటర్ పుష్ప నగేష్ అధికారులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం డ్రయినేజీ సమస్య గురించి తెలుసుకొని కాలనీలో పర్యటించారు. వెంటనే నూతన పైప్‌లైన్ కోసం ప్రతిపాదన పూర్తి చేయాలని జలమండలి మేనేజర్ జనార్ధన్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రభు, కాలనీవాసులు రాజనర్సింహ, ప్రసాద్, మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్, సీఎం మల్లేష్, పెంటయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా చర్యలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రోడ్డు నిర్మాణ పనులతో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు బొల్లారం సీఐ నయముద్దీన్‌తో కలిసి మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి మున్సిపల్ పరిధిలోని ఐడీఏ చౌరస్తా నుంచి బ్యాంక్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను శుక్రవారం పర్యటించారు. కాగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపడతామని సీఐ తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాలనీ కిచెందిన బీఆర్ఎస్ నాయకులు బషీర్, రాము, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ద్రోహం షార్ట్ ఫిల్మ్‌ను విడుదల చేసిన సీఐ

నవతెలంగాణ-జోగిపేట



'నందు' క్రియేషన్స్ పతాకంపై అందోల్ మండలం తలేల్మ గ్రామానికి చెందిన బోయిని నందకుమార్ నటించి దర్శకత్వం వహించిన ద్రోహం షార్ట్ ఫిల్మ్‌ను జోగిపేట సీఐ నాగరాజు చేతులమీదుగా శుక్రవారం విడుదల చేశారు. ఈ చిత్రంలో నటీనటులుగా పల్లె వెంకటరమణ, ముప్పారం పద్మారావు, ఆంజనేయులు యాదవ్, పోగుల జగన్ గౌడ్, ఎండీ.ఖలీల్, మన్నె యాదయ్యలు నటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీసి యువతకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. షార్ట్ ఫిలిం విజయవంతం కావాలని, నటీనటులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని కాపాడిన ఆనంద్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

శ్రీకాకుళానికి చెందిన జగన్‌రావు, దేవకి దంపతులు గత 25 ఏండ్లుగా బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని వినాయకనగర్ 14వ వార్డులో నివాసం ఉంటున్నారు. అయితే గత ఆరు నెలలుగా జగన్‌రావు ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నాడు. అతనికి ఏ సమస్య ఉందో వైద్యులు సరిగ్గా చెప్పకపోవడంతో.. విసిగిపోయిన అతడు శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు. గమనించిన అతని భార్య కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి ఫోన్ చేసి విషయం తెల్పగా.. ఆయన వెంటనే 108 అంబులెన్స్‌కి సమాచారం అందించాడు. దగ్గరుండి బాధితుడికి మనోధైర్యం చెబుతూ.. అంబులెన్స్ ఎక్కించి ఆసుపత్రికి పంపిచాంరు. అంతేకాకుండా వారికి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పి.. అత్యసర సాయంగా రూ.2వేలు అందజేశారు.

నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటైన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను జిన్నారం ఉపసర్పంచ్ నీలం సంజీవ బృందం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ చౌరస్తా వద్ద 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యులు గోపగాని శ్రీనివాస్ గౌడ్, విద్యుత్ లైన్మెన్ సుమన్, నాయకులు బొంతపల్లి బ్రహ్మేందర్ గౌడ్, తోట నర్సింగ్‌రావు, రాజ్‌కుమార్, మల్లేష్, నిఖిల్, ప్రేమ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శిగా వెంకటేష్ యాదవ్



నవతెలంగాణ-జోగిపేట

టీడీపీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శిగా జోగిపేట పట్టణానికి చెందిన సీనియర్ నాయ కులు ఎర్రగోళ్ల వెంకటేష్ యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియామక పత్రాన్ని జారీ చేశారు. కాగా దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన నాటి నుంచి వెంకటేష్ యాదవ్ టీడీపీలో కొనసాగుతున్నారు. తననుఈ పదవిలో నియమించిన జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు.

మైనార్టీ రుణాలపై.. అయోమయంలో ఎమ్మెల్యేలు

- మైనార్టీలకూ లక్ష రుణం అందిస్తామని అసెంబ్లీలో ప్రకటించిన సీఎం
- ఆరు నెలల క్రితమే లబ్దిదారుల ఎంపిక పూర్తి
- సీఎం తాజా ప్రకటనతో.. ఎమ్మెల్యేల వద్దకు దరఖాస్తుదారుల క్యూ
- గతంలో దరఖాస్తు చేసుకున్న వారికే అంటున్న అధికారులు
- తలలు పట్టుకుంటున్న ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని వర్గాలతో పాటు మైనార్టీలకు కూడా ఎలాంటి బ్యాంకు గ్యారంటీ లేకుండా వ్యాపార నిమిత్తం రూ.లక్ష సాయంం అందిస్తామని సీఎం కేసీఆర్ ఇటీవలే అసెంబ్లీలో ప్రకటించడంతో.. నియోజకవర్గాల్లో దరఖాస్తుదారుల తాకిడి ఒక్కసారిగా పెరిగింది. జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, పటాన్చెరు నియోజకవర్గాల్లో మైనార్టీలు తమ ఎమ్మెల్యేల వద్దకెళ్లి.. తమకు కూడా లక్ష రూపా యల రుణం ఇప్పించాలని మొరపెట్టు కొంటు న్నారు. ఇందుకు సంబంధించి కావాల్సిన వివిధ ఫారాలను, ఫోటోల ను జత పరచి క్యాంపు కార్యాలయాల్లో అందిస్తు న్నారు. అం యితే మైనార్టీ రుణాలకు సంబంధించి ఇదివరకే లబ్దిదారుల ఎంపిక జరిగిందని అధికారులు చెబుతుండడంతో ఏం చేయాలో తెలియక ఎమ్మెల్యేలు అయోమయానికి గురవుతున్నారు.

2022-23 సంవత్సరానికి సంబంధించి ఆరు నెలల క్రితమే రూ.2 లక్షల రుణానికి మున్సిపాల్టీ, ఎంపీడీవో కార్యాలయాల్లో జిల్లాలోని 11 వేలమంది మైనార్టీలు దరఖాస్తులు చేసుకున్నారు. విచారణ జరిపిన ఎంపీడీవో, మున్సిపల్ అధికారులు బ్యాంకు అధికారులతో సమావేశాలు నిర్వహించి 564 మంది లబ్దిదారులను అర్హులుగా ఎంపిక చేశారు. అందులో జిల్లాలో ఇప్పటికే 200 పైచిలుకు లబ్దిదారులకు రుణాల మంజూరీ పత్రాలను సైతం అందించారు. కానీ ఇటీవలే జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 'అన్ని వర్గాలతో పాటు మైనార్టీలకు కూడా బ్యాంకుతో సంబంధం లేకుండా రూ.లక్ష రుణం ఇస్తాం' అని సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీంతో చిన్నాచితక వ్యాపారులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. కాగా దరఖాస్తులను పరిశీలించాల్సిన జిల్లా మైనార్టీ శాఖ అధికారులు మాత్రం తమకు కొత్త దరఖాస్తుల విషయం తెలియదని.. ఇది వరకే లబ్దిదారుల ఎంపిక జరిగిందని చెబుతున్నారు. దరఖాస్తుదారులందరూ ఎమ్మెల్యే వద్దకు క్యూ కడుతుండడంతో.. ఏం చేయాలో తెలియక ఎమ్మెల్యే తలలు పట్టుకుంటున్నారు. మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఎంపిక చేసిన 564 మందికి.. ఈ లక్ష రూపాయల పథకాన్ని ఎలా వర్తింప చేస్తారని.. తాము మైనారిటీలకు ఏ విధంగా సమాధానం చెప్పాలని తర్జనభర్జన పడుతున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఇస్తే తప్పా.. సమస్య పరిష్కారానికి నోచుకోదని అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికే ఎంపిక జరిగింది

ప్రతీ నియోజకవర్గంలో 120 మంది లబ్దిదారుల చొప్పున ఇప్పటికే ఎంపిక జరిగింది. గత ఆరు నెలల క్రితమే జిల్లాలో 11వేల దరఖాస్తులు రాగా అందులో 564 మందికి లబ్దిదారులకు ఎంపిక చేశాం.

– జాదవ్, జిల్లా మైనార్టీ అధికారి



'కుష్టు' నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని వైద్య ఆరోగ్యశాఖ డా.అధికారి గాయత్రిదేవి అన్నారు. డిఎంహెచ్వో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడుతూ.. ఆగస్టు 16 నుండి 30 వరకు ఎల్సిడి కార్యక్రమం ప్రారంభమవు తుందన్నారు. ప్రతీ ఆశా కార్యకర్త ఆయా గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి పరీక్షించి.. ఎవరికైనా మచ్చలు ఉంటే ఆయా పిహెచ్సి మెడికల్ ఆఫీస ర్‌కి రిఫర్ చేయాలన్నారు. ఎల్‌సిడిసి కార్యక్రమంలో ప్రతీ ఆరోగ్య కార్యకర్త పాల్గొనాలన్నారు. కాగా కుష్టివ్యాధి పూర్తిగా నయమవుతుందని.. ఎండిటి డ్రగ్స్ తప్పనిసరిగా తీసుకోవా లని సూచించారు. మల్టీ బ్యాక్టీరియాకి 12 నెలలు కోర్సు, పానిక్ బ్యాక్టీరియాకి ఆరు నెలల కోర్స్ ఉంటుందన్నారు. స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ రవికాంత్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ వ్యాధి వస్తే.. రోగి చర్మంపై రంగు మచ్చలు ఉంటాయన్నారు. అరికాలు, అరి చేతులు, కండరములు బలహీనత లేదా అంగవైకల్యం ఉండడంతో పాటు.. కళ్ళు ఎరువు, రెప్పల బలహీనత కలిగి ఉంటారన్నారు.

కోట్ల రూపాయలతో డివిజన్ల అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పటాన్‌చెరు

జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తూ, మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా నిలుస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, శాంతినగర్ కాలనీలలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపటనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్‌చెరు రామచంద్రాపురం, భారతీనగర్, డివిజన్ల పరిధిలో సీసీరోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం ఇటీవల రూ.22 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. వీటి ద్వారా ప్రతి కాలనీలో నూతన సీసీరోడ్ల నిర్మాణంతోపాటు వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నావన్నారు. వాటితోపాటు ప్రతి వార్డులో ఓపెన్ జిమ్, పార్కులు, వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణానికి కృషి చేస్తున్నామ న్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కువ్వార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజ య్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాయసముద్రం అభివృద్ధి పనులకు ఆటంకం కల్పించొద్దు

- బీహెచ్ఈఎల్ యాజమాన్యాన్ని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువు కట్టపై చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు అడ్డు తగలకుండా బీహెచ్ఇఎల్ యాజమాన్యం సహకరించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాయసముద్రం చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు కట్టపై సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిం చారు. చెరువుకట్ట పరిధిలోని కొంత ప్రాంతం తమ పరిధిలోకి వస్తుందంటూ భెల్ యాజమాన్యం సీసీరోడ్డు నిర్మాణ పనులను నిలిపివేసింది. ఈ అంశంపై శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, జిహెచ్ఎంసి రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి నిర్మాణ పనులను ఎమ్మెల్యే జీఎంఆర్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం బిహెచ్ఇఎల్ పరిశ్రమ ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్మాణ పనులను అడ్డుకోవద్దని కోరారు. ప్రజల అవసరాల నిమిత్తం సీసీరోడ్డు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, చంద్రశేఖర్ గుప్తా, జగన్నాథ్ రెడ్డి, వాసుదేవ్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



కార్పొరేషన్ రుణాలకు లబ్దిదారుల ఎంపికను బహిరంగంగా జరపాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ లబ్దిదారుల ఎంపిక బహిరంగ ప్రదేశంలో లాటరీ సిస్టం ద్వారా చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవనిర్మాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ.. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ ద్వారా పేద ప్రజలకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. అయితే జహీరాబాద్ నియోజకవర్గంలో కార్పొరేషన్ లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపించారు. గతంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సాయం కోసం లబ్దిదారుల ఎంపిక అధికార యంత్రాంగం ద్వారా మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో జరిగిందన్నారు. కొంతమందికి బ్యాంకు కౌన్సిలింగ్ లెటర్ కూడా వచ్చాయన్నారు. ఆ జాబితాను పూర్తిస్థాయిలో తారుమారు చేస్తూ కొత్త ఎంపికను ప్రవేశపెట్టారని.. ఇది సరికాదన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు తమ అనుచరులను మాత్రమే ఈ ఎంపికలో చేర్చారన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాల్లో ఓ నాయకుడు తన పలుకుబడిని ఉపయోగించి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఇప్పించారని ఆరోపించారు. కావున ఈ కార్పొరేషన్ పథకానికి లబ్దిదారులను పూర్తిగా బహిరంగ ప్రదేశంలో లాటరీ సిస్టం ద్వారా ఎంపిక జరపాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట డిగ్రీ కళాశాలలో గ్రంథపాలకుల దినోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ 131వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.అడివి రాజు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అడివి రాజు మాట్లాడుతూ.. గ్రంథాలయ విభాగం అభివృద్ధికి రంగనా థన్ చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థులందరికీ గ్రంథాలయం యొక్క ఉపయోగం, దాని ప్రాముఖ్యతను తెలిపారు. కళాశాల లైబ్రేరియన్ ఎం.సంధ్య మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పుస్తకాలు, ఆన్లైన్లో దొరికే సమాచార వనరుల గురించి వివరించి.. సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.సుప్రియ ప్రసంగిస్తూ పుస్తక పఠనం యొక్క ఉపయోగం, దాని ప్రాముఖ్యతను వివరిం చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత, గోపాల్, జూలజీ అధ్యాప కులు, అనసూయ ఎకనామిక్స్ అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌డీఐ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాలివ్వాలి

- పరిశ్రమ ఎదుట స్థానిక యువకుల ఆందోళన

నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని గోవిందాస్‌పల్లి గ్రామ శివారులో గల ఆర్‌డి ఇండస్ట్రీస్‌లో స్థానికులకు ఉద్యోగాలివ్వాలంటూ.. పరిశ్రమ ఎదుట గోవిందరాజుపల్లి గ్రామ యువకులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేండ్ల క్రితం పరిశ్రమ నెలకొల్పినప్పుడు.. స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యాజమాన్యం చెప్పిందన్నారు. కానీ ఇప్పటివరకు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా.. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు తమ భూములు కోల్పోయి నిరుద్యోగులుగా ఉన్నామని.. పరిశ్రమ యజమాన్యం స్పందించి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో శివరాజ్, అర్జున్, రాజు, మల్లేశం, వంశిరెడ్డి, కోటీశ్వర్, శ్రీశైలం, ముత్తయ్య, మన్నే అర్జున్, శేఖర్, సురేష్, పరమయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



డేటా ఇంజనీరింగ్‌పై గీతమ్‌లో అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోఅంతర్జాతీయ సదస్సు నిర్వహణకు సమాయత్తమవుతోంది. 'డేటా ఇంజనీరింగ్ అండ్ మెషిన్ ఇంటెలిజెన్స్' అనే అంశంపై నవంబర్ 22 నుంచి 24 వరకు సదస్సు నిర్వహించనున్నట్టు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. డేటాసైన్స్, డేటా ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సుస్థిరత విజ్ఞాన ఆధారిత నిపుణుల వ్యవస్థలపై ఆలోచనలు, కొత్త పరిశోధనల్లోని అంతర్గత అంశాలను పంచుకోవడానికి విశ్వవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, విద్యావేత్తలకు ఒక అంతర్జాతీయ వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి ప్రముఖ వక్తలు పాల్గొంటున్నారన్నారు. సైద్ధాంతిక, ఆచరణాత్మక, ప్రయోగాత్మక డొమైన్‌లతో సహా అన్ని ఇతర రంగాల నుంచి పరిశోధన పత్రాలను ఈ సదస్సులో సమర్పించవచ్చని, ఎంపిక చేసిన పత్రాలను సింగర్ ప్రొసీడింగ్స్ పుస్తకంగా ప్రచురిస్తామన్నారు. పరిశోధనా పత్రాలను సెప్టెంబర్ 10వ తేదీలోగా సమర్పించాలని, వాటిని ఆమోదించినదీ, లేనిదీ సెప్టెంబర్ 30లోగా తెలియజేస్తా మన్నారు. ఇందు లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 15వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని స్పష్టీకరించారు. పరిశోధనాంశాలు, పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం 96201 60306ని సంప్రదించాలని లేదా గీతం కి ఈ-మెయిల్ చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బాలరక్షక్ భవన్‌లో న్యాయ అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవధికారి సంస్థ ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మెన్ జి.సుదర్శన్ సూచనలతో కార్యదర్శి జై.హనుమంతరావు సంగారెడ్డి పట్టణంలోని బాల రక్షక్ భవన్‌లోని జువెనైల్ కోర్టు వద్ద న్యాయ అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు జడ్జి హనుమంతరావు, జువెనైల్ కోర్ట్ జడ్జి శాలిని హాజరై మాట్లాడారు. నేరం మోపబడిన బాలలను నేరస్తులుగా చూడొద్దని.. వారి హక్కులకు భంగం కలిగించొద్దన్నారు. పోలీసు వారు వారితో సరైన పద్ధతిలో మెలగాలన్నారు. మోపబడిన నేరాలు గురించి కలత చెందకుండా బాగా చదువుకోవాలని.. వాటిని అధిగమించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సిబ్బంది పోలీసులు బాలలు పాల్గొన్నారు.

అలీ అబ్బాస్ జాతరలో నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని మంబాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలీ అబ్బాస్ జాతరలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పాల్గొని.. పీర్లను దర్శించుకుని దట్టి కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జాతర నిర్వాహకులు ఆయన్ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలతో పాటు మండల నియోజకవర్గ ప్రజలందరూ అలీ అబ్బాస్ సవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. సీఎం కేసీఆర్ అన్ని మతాల పండగులకు ప్రాధన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ తలారి దయానంద్,మాజీ సర్పంచ్ నర్సింలు, లక్ష్మణ్, రాజు, విష్ణు, శ్రీనివాస్, పవన్, శ్రీనివాస్, ప్రకాష్, విజయ్, శ్రీకాంత్, ప్రశాంత్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



కంసానిపల్లిలో కండ్లకలక పై అవగాహన

నవతెలంగాణ-జోగిపేట

గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం నుంచి కంసానిపల్లికి వచ్చిన వ్యవసాయ విద్యార్థులు కండ్లకలక వ్యాధిపై గ్రామంలో పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, నివారణ, పాటించ వాల్సిన జాగ్రత్తలపై ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యాక్రమంలోసర్పంచ్ మన్నే యాదగౌడ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయులు, వ్యవసాయ విద్యార్థులు ప్రవీణ్, ప్రేమ్ కుమార్,రక్షిత్,కార్తీక్ చంద్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

స్వయం ఉపాధి ద్వారా యువత అభివృద్ధి చెందాలని బీజేపీ బొల్లారం అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. బాచుపల్లిలోని దత్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మోటర్స్ బైక్ మెకానిక్ షాపును ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని, తద్వారా వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ చంద్రయ్య, బీంరావు తదితరులు పాల్గొన్నారు.





ఇంటింటికీ హరితహారం మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

హరితహారంలో భాగంగా బొల్లారం పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన వైఎస్ఆర్ కాలనీలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బొల్లారం సిఐ నయముద్దీన్, ఆర్వో శ్రీధర్, పురపాలక సిబ్బంది, మెప్మా ఆర్.పి లు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాశీంపూర్ తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినందుకుగాను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి తండాడవాసులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో తండావాసులు ఎమ్మెల్యేను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవనం కోసం నిధులను కేటాయించి పంచాయతీ భవనం నిర్మిస్తామన్నారు. కాశీంపూర్ తండావాసుల కష్టసుఖాలను తెలుసుకొని ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందే కొండ రెడ్డి, చల్మెడ ఎంపిటిసి బాల్రెడ్డి, ధరావత్ రామచంద్రం, బాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు

మెదక్

3

నవతెలంగాణ

శనివారం 12 ఆగస్టు 2023

ఆయిల్ ఫామ్ పంటలకు ప్రోత్సహం



నవతెలంగాణ-నిజాంపేట

జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు. మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎకరాకు 57 ఆయిల్ ఫామ్ మొక్కలు సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సబ్సిడీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్, సంవత్సరానికి అంతర పంటల సాగు నిర్వహణకు 4200 చొప్పున ఇవ్వడం జరుగుతుందని సూచించారు. ఆయిల్ ఫామ్ మొక్కలలో అంతర పంటలుగా వేరుశనగ, పత్తి మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలు వేసుకోవచ్చని సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసి రైతులు అధిక లాభం పొందాలని సూచించారు. ఏఈఓ శ్రీలత రైతులు మాధవరెడ్డి, రామచంద్రారెడ్డి కిష్టయ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ- కొల్చారం

కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సహకారం, కార్పెడ్ స్వచంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆ సంస్థ సోషల్ మోబులైజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం కొల్చారం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సుకు సంస్థ కౌన్సిలర్ దయ శీల హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బాలల హక్కుల పై తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే సంస్థ ఆక్టివిటీస్ ను తెలుపుతూ విద్యార్థులకు చైల్డ్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజెస్, చైల్డ్ రైట్స్, సెక్సువల్, అబ్యూస్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏ ఎస్సై వాణి, కళాశాల ప్రిన్సిపాల్ యతి రాజివల్లి, రాధిక, రమేష్, లక్ష్మీనారాయణ, అశ్విన్ కుమార్, శోభ, వేణుగోపాల్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామం లో 2022-23 వార్షిక గ్రామ మహిళా సమాఖ్య సర్వ సభ్య సమావేశాన్ని అధ్యక్షురాలు చాకలి లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. 2022-23 ఆర్థిక సంత్సరానికి సంబంధించి గ్రామ సంఘం ఆడిట్ రిపోర్ట్, జమ చెల్లింపులు చదివి వినిపించారు. మొత్తము 25 మహిళాసంఘాలు ఉన్నాయని, అందులో 267 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. 2022-23 సంత్సరములో గ్రామం సంఘం సాధించిన ప్రగతిని వివరించారు. నిరుపేద పేద మహళలు అందరిని సంఘాలలో చేర్పించారు. బ్యాంక్ రుణాలు 18 సంఘాలకు ఒక కోటి 31 లక్షలు అందించడం జరిగింది. కార్యచరణ ప్రణాళిక 2023-24కు కూడా ఆమోదం తెలిపారు. బ్యాంకు లింకేజీ 22 సంఘాలకు రూ.1.33 కోట్లు అందించడం. కొత్త వ్యాపారాలు 16 ఏర్పాటు చేయాడం.స్త్రీ నిధి 22 సంఘాలకు రూ.18.40 లక్షలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ బుర్ర బాల్ నరవ్వ ఉప సర్పంచ్ బాలెంల శ్రీ నిధి ఎపిఎం వెంకటస్వామి, సీబీఐ ఆడిటర్ నాగరాజు, సీసీ స్వరూప, వివో ఏ మంగమ్మ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ -పాపన్నపేట

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దాలని పాపన్నపేట మండలాభివృద్ధి అధికారి జగదీశ్వర్‌చారి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్ది మలేరియా, డెంగ్యూ, డయేరియా వ్యాధులు ప్రబలకుండా అరికట్టాలని సూచించారు. ప్రతి ఆరు గ్రామ పంచాయతీలకు ఒక బృందంగా ఏర్పాటు చేసుకుని అయా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగన్నాథం, సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగా రెడ్డి, బాపు రెడ్డి, నవీన్, స్రవంతి శ్రీనివాస్, సంగప్ప, వెంకట్ రాములు, శ్రీకాంత్, ఎంపీటీసీలు శ్రీనివాస్, రాము, కుబేర్, ఎంపిఇఓ లక్ష్మీకాంత్ రెడ్డి, వివిధ గ్రామల పంచాయతీ కార్యదర్శులు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-కౌడిపల్లి

వర్షాకాలం ఉండడంతో ఇండ్ల వద్ద నీటి నిల్వ లేకుండా చూసుకోవడంతో పాటు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని డిఎం హెచ్ వో చందు నాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో డాక్టర్లు ఫీల్డ్ సర్వే చేస్తున్న సందర్భంలో తనిఖీ చేసి బిపి షుగర్ వ్యాధిగ్రస్తుల కు సరైన మందులు పంపిణీ చేస్తున్నారా, టైంకి వెళ్లి వారి స్థితిగతులు తెలుసుకుంటున్నారా లేదా అన్నది ఇండ్లకు వెళ్లి పేషెంట్లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించే మందులు, కిడ్స్ సరిగా అందుతున్నాయా, వారు వేసుకున్న మందులు ఎలా ఉన్నాయనేది నివేదిక అందించాలన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు గ్రామాల్లో ఫీల్డ్ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు మండలంలో రూ.1.79 లక్షల విలువ చేసే మందులు వచ్చాయని 90% రోగులకు మందులు పంపిణీ చేశామన్నారు. సంబంధిత ఏఎన్ఎం, ఆస్పత్రికి వెళ్తే రోగులకు అందుబాటులో మందులు ఇస్తామన్నారు. మురికి కాలువలను చూసి, ఇలాంటి మురికి నీరు ఉంటే రోగాలు వస్తాయని తక్షణమే మురికి కాలువలను శుభ్రం చేయించాలని లేదంటే చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్‌వో విజయ లక్ష్మి పి హెచ్ సి డాక్టర్ శ్రీకాంత్, ఎం పి హెచ్ ఈ ఓ మల్లికార్జున్ , రాధా కిషన్, సూపర్వైజర్లు శ్రీధర్ రెడ్డి, రమేష్, ఏఎన్ఎం చిన్నమ్మ, సుమిత్ర ఉన్నారు.

షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నార్సింగి

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో సీఎం కేసీఆర్ ప్రతి ఆడ బిడ్డ పెళ్లికి మేన మామలా తోడు అందిస్తున్నారని ఎంపిపి సబిత, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డిలు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎంపిపి చిందం సబిత రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి, జెడ్పీటీసీలు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో మాత్రమే ఆడ పిల్లల పెళ్లి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్న ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని మహిళల పేరిట మంజూరు చేస్తున్నారన్నారు. కళ్యాణ లక్ష్మి లబ్ది దారులు వచ్చిన డబ్బులను వృధా కాకుండా పొదుపు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నె ప్రభుదాస్, నార్సింగి సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, పెద్ద తాండా సర్పంచ్ చత్రియా నాయక్, నార్సింగి ఉప సర్పంచ్ కాలేరు యోగి, ఎంపీటీసీలు సత్యనారాయణ, సుజాత గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యెన్నం లింగా రెడ్డి, వార్డు సభ్యులు ఫరీద్, జమీర్, మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ సీనియర్ నాయకుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్: తెలంగాణలో అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందు కెళ్తోందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్, హవేలీఘనపూర్ మండలాల్లోని నాగపూర్, తిమ్మనగర్, మక్తభూపతిపూర్ గ్రామాలకు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిని ఆకాంక్షించి బీఆర్ఎస్ లోకి చేరడం అభిందనీయమన్నారు. కొత్త గ్రామ పంచాయతీ కావాలనే ప్రజల ఆకాం క్ష మేరకు మోటకాడి, చీపురు దుబ్బ తండా పంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ. 3 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బేస్మెంట్ స్టార్ట్ చేసిన వారికి తప్పకుండా అందజేస్తామని తెలిపారు. వచ్చే నెల 15 వరకు రైతులకు రుణమాఫీ అవుతుందన్నారు. రైతు బంధు ఆరు ఎకరాల వరకు పడుతుందని, దశల వారీగా అభివృద్ధి జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అంజా గౌడ్, నాగపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు,పిఎసిఎస్ చైర్మన్ శ్రీహరి, వైస్ చైర్మన్ పురం శంకర్, మక్త భూపతిపూర్ సర్పంచ్ సుంకరి నర్సింలు, నాయకులు ఆనంద్, రాంచంద్రారెడ్డి, మ్యాకల సాయిలు, సాంబశివరావు, బాలయ్య, ఆంజనేయులు, సాప శ్రీనివాస్, షాకీర్, నర్సింలు, కిష్టయ్య, రవికుమార్, పోచయ్య బాలయ్య పాల్గొన్నారు.

రేషన్ కార్డులో పేర్ల నమోదుకు ఐదేండ్లుగా ఎదురుచూపులు

- వివరాల నమోదుకు అవకాశమివ్వని ప్రభుత్వం

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

రేషన్ కార్డుల్లో పేర్ల నమోదుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో ప్రజలు తిప్పలు పడుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా సర్కార్ స్పందించకపోవడంతో పేదలకు ప్రభుత్వ పథకాలు దూరమవుతున్నాయి. రేషన్ కార్డులో పిల్లల పేర్లు నమోదు చేసుకుందామని మీసేవకు వెళ్తున్న తల్లిదండ్రులకు నిరాశే మిగులతుంది. ఉన్నతధికారుల వరకు వెళ్లినా సర్కార్ నిర్ణయం తీసుకోనిదే తాము ఏమి చేయలేమంటూ చేతులెతేస్తున్నారు. పెద్దశంకరంపేట మండలం 27 గ్రామపంచాయతీ లలో 27 రేషన్ షాపులు వున్నాయి మండంలంలో మొత్తం తెల్ల రేషన్ కార్డులు 1098 కార్డులు వున్నాయి ఇందులో 12 అన్నపూర్ణ కార్డులు 751 అంత్యోదయ కార్డులు, అన్ని కార్డులు కలిసి 10861 కార్డులు ఉన్నాయి. మండలానికి 22417 క్వింటాళ్ల బియ్యం ప్రతి నెల లబ్ధిదారులకు పంపిణి చేస్తున్నారు.

పథకాలకు దూరం

రేషన్ కార్డులు లేకపోవడంతో సామాన్య ప్రజలు వివిధ పథకాలకు, సబ్సిడీలకు దూరమవుతున్నారు. ఈ కార్డు ద్వారా అందించే రూపాయికి కిలో బియ్యం చక్కర అందుకోలేకపోతున్నారు. గతంలో కుటుంబం మొత్తానికి రేషన్ కార్డు ఒక లీగల్ డాక్యుమెంట్‌గా పనిచేసేది. గ్యాస్ సబ్సిడీకి కూడ ఇదే వాడేవారు. ఆరోగ్య శ్రీ ఆసుపత్రిలో వైద్య సేవలకు ఇది ఎంతో ఉపయోగపడేది. డ్రైవింగ్ లైసెన్స్, స్కాలర్షిప్‌లు, నివాస సర్టిఫికెట్ల జారీకి ఈ కార్డు అవసరం పడుతుంది. రేషన్ కార్డు లేక అన్ని రకాల సేవలకు ప్రజలు దూరమవుతున్నారు. ఒక్క పెద్దశంకరంపేట మండలంలోనే 500 మంది వివరాల నమోదు కోసం ఎదురుస్తున్నారు. మండలం లో ఇప్పటి వరకు 600 మంది ఆన్లైన్‌లో పేర్లు నమోదు చేసుకొని, డిఎస్ఓ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ లబ్ధిదారులు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మరికొందరు ఆధార్ కార్డుకు రేషన్ కార్డు లింక్ చేయకపోవడంతో రేషన్ పొందలేకపోతున్నారు.

పెరుగుతున్న ఖర్చుల భారం

రేషన్ కార్డు లేక ప్రజలకు భారమవుతోంది. బియ్యం ఇతర సరకులు బయటనే కొనుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆరోగ్య సేవలు, విద్య పరమైన సర్వీస్‌లకు దూరం అవుతున్నారు. కొన్ని శాఖలు రేషన్ కార్డు ఉంటేనే పథకాల మంజూరు చేస్తున్నాయి. కొత్త కార్డుల కోసం మీసేవ కేంద్రాల చుట్టూ బాధితులు కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయింది. చనిపోతే వెంటనే రేషన్ కార్డులో పేరు తీసేసే ప్రభుత్వం పిల్లలు పుడితే మాత్రం రేషన్ కార్డులో పేరు నమోదుకు అవకాశం ఇవ్వడం లేదని లబ్దిదారులు మండిపడుతున్నారు. ఇకనైనా సర్కార్ దృష్టిసారించి వివరాల నమోదుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

ఎటువంటి గైడ్‌లైన్స్ అందలేదు



శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ , పెద్దశంకరంపేట

ప్రభుత్వం నుంచి ఎటువంటి గైడ్‌లైన్స్ అందలేదు రేషన్ కార్డులో పేర్లు నమోదు కోసం చాలా మంది లబ్దిదారులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే చేర్పులు మార్పులు చేపట్టడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటివరకు వివిధ కారణాలతో మృతి చెందిన వారి సమాచారం ఆధారంగా రేషన్ కార్డులలో పేర్లను తొలగించాము.



ఇబ్బంది అవుతుంది



మన్నే అనూషమ్మ, బూర్గుపల్లి పెద్దశంకరంపేట

గ్రామంలో అంత్యోదయం కార్డు వున్నా మూడు సంవత్సరాల నుంచి రేషన్ బియ్యం వస్తలేవు. ఆధార్ కార్డుకు రేషన్ కార్డు లింక్ చేయించుకోలేదు. అధికారలు ఇలాంటి చిన్న చిన్న తప్పులను సరిచేసి లబ్ధిదారులకు రేషన్ బియ్యం వచ్చేటట్టు చూడాలి.

మెదక్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి ఆశావాహుల్లో నేనొక్కడిని

- మెదక్ అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా
- నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు 17న మెగా జాబ్ మేళా
- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశావాహుల్లో నేనొక్కడినని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుచన్‌పల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. మెదక్ నియోజకవర్గం నుంచి 4000 మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదులోని 70 కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు ప్రకటించారు. మెదక్ సాయి బాలాజీ గార్డెన్‌లో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏడవ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, పీజీలతోపాటు ఐటిఐ ఇతర డిప్లమా కోర్సులు చదివిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి అనువుగా ఉండేలా క్యూ ఆర్ కోడ్ ఇస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారం కూడా అందజేయవచ్చని సూచించారు. మెగా జాబ్ మేళా ఏర్పాటులో జిల్లా కలెక్టర్, ఎస్పీ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. నైపుణ్యం మేరకు పారదర్శకంగా వారి అర్హతల ఆధారంగా ఉద్యోగులకు ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, గంగా నరేందర్, పుట్టి అక్షయ్ కుమార్, సాన సత్యనారాయణ, ఎంపీటీసీలు అర్చన శ్రీనివాస్, జ్యోతి సిద్ధి రెడ్డి, సర్పంచులు దేవా గౌడ్, యామిరెడ్డి, సౌందర్య వినోద్, లక్ష్మీనారాయణ, మహిపాల్ రెడ్డి, సరిత సాయి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు స్వామి నాయక్, శీను నాయక్ ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రంజా పాల్గొన్నారు.



ఎంటర్ ప్రైజెస్ గుర్తింపులో మెదక్ జిల్లా మొదటి స్థానం

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్



నవతెలంగాణ-నర్సాపూర్

ఎంటర్ ప్రైజెస్ గుర్తింపులో రాష్ట్రంలోనే మెదక్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మండల సమైక్య కార్యాలయంలో క్లస్టర్ స్థాయి ఏపీఎం, సీసీలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంటర్ ప్రైజెస్ గుర్తింపులో మెదక్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన విషయాన్ని గుర్తుచేస్తూ, అదే స్ఫూర్తితో మహిళా సంఘాల ద్వారా బ్యాంకు బకాయిలు కట్టించడంతోపాటు రుణాలు ఇప్పించాలన్నారు. అదేవిధంగా స్త్రీ నిధి బకాయిలు కట్టించడం , స్త్రీ నిధి రుణాలు ఇప్పించడంతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు గ్రౌండ్ చేయాలన్నారు. ఐబి విభాగంలో అన్ని అంశాల్లో 100% పనిని ఈ నెల చివరి వరకు పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి భీమయ్య, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్, శ్రీనిధి రీజినల్ మేనేజర్ గంగారాం, ఆయా మండలాల ఈపీఎంలు గౌరీ శంకర్, సంగమేశ్వర్, ప్రేమలత, వెంకటేశ్వర్లు, శంకరయ్య, డీజీఎంలు దత్తాత్రి ,లాలూ నాయక్, సీసీ నరసింహులు, ఆంజనేయులు, దేవి సింగ్, రవీందర్, ప్రవీణ ,భాగ్య ,సరిత, పోచయ్య ,అకౌంటెంట్ కొండి మల్లేశం, ఆపరేటర్ సురేష్ , ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని స్థానిక పెద్దమ్మ ఆయల ఆవరణలో రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాసుల సిద్ధరాములు బీఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 20 మంది తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి మేడమ్ బాలకృష్ణ సుప్రభాతుల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ,సుప్రభాత రావులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరినా కేసీఆర్ నియంత ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. మండల కేంద్రంలో పిహెచ్ సి సెంటర్‌ను చూపించాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి సవాల్ విసిరారు. అదే విధంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మెదక్ ఎంపీ అని మర్చిపోయి దుబ్బాక నియోజకవర్గంపై దృష్టి సారించి మెదక్ ప్రజలను మర్చిపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోల్ సాబ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అశోక్ నాయక్,అల్లాడి వెంకటేష్,డాకి స్వామి,వెంకటేశం,భరత్ గౌడ్,షేక్ సల్మాన్, నవీన్ చౌదరి, జాకీర్, ప్రభాకర్, నాగేందర్, గౌతమ్ పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- కేఎన్ఆర్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రహదారి నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని కేఎన్ఆర్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని కోలపల్లి పాత టోల్ ప్లాజా వద్ద 161 వ జాతీయ రహదారిపై వాహన చోదకులకు డ్రైవర్లకు శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వాహన చోదకులు, డ్రైవర్లు, కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు. గతంలో సైతం ఎన్ హెచ్ ఏ ఐ ఆధ్వర్యంలో హెల్మెట్లను పంపిణీ చేశారు. గ్రామాలలో రహదారి నిబంధన పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వాహన చోదకులు ప్రయాణికులు రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ 161 ఎన్ హెచ్ ఎ ఐ ఇ ఈ విజయ్ కుమార్, ప్రెసిడెంట్ ఇంజనీర్ విజయరాజు, ఐఎంఎస్ మేనేజర్ కాజా మొయినుద్దీన్, కిరణ్ కుమార్, ప్రశాంత్ శివకుమార్ కె ఎన్ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

- విద్యుత్ ఉప కేంద్రాల ఆపరేటర్లతో మెదక్ డీ.ఈ లీలా ప్రసాద్



నవతెలంగాణ-నార్సింగి

వర్షా కాలంలో విద్యుత్ షాక్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, విద్యుత్ ఆపరేటర్లు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని మెదక్ డీ.ఈ, ఎం.అర్.టీ లీలా ప్రసాద్ సూచించారు. తుప్రాన్ పట్టణంలోని జేపీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన డివిజన్ 33/11కేవీ ఉప కేంద్రాలలో పని చేస్తున్న ఎనిమిది ఉపకేంద్రాల ఆపరేటర్లతో లీలాప్రసాద్ ఆధ్వర్యంలో ఉప కేంద్రాలలో ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సూచనలు చేయడానికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లీలాప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా ఎర్త్ రాడ్లు వాడాలని, చేతికి తప్పనిసరిగా తొడుగులు వేసుకోవాలన్నారు. తలను కాపాడడం కోసం హెల్మెట్లను, కాళ్ళకి గంబూట్లు వాడాలని సూచించారు. ఇటీవలి కాలంలో ఎల్సీలో పొరపాట్ల వల్లనే చాలా ప్రమాదాలు సంభవించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీ.ఈ రాజేందర్, ఏ.డీ.ఈ రాజ మల్లేశం, రామాయంపేట ఏ.డీ.ఈ సుధాకర్, తూప్రాన్ ఏ.ఈ, నార్సింగి ఏ.ఈ సీ.హెచ్ స్వామీ వివిధ ఉప కేంద్రాల ఏ.ఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని సన్మానించిన రేషన్ డీలర్లు



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ రేషన్ డీలర్ల కమిషన్ పెంచెందుకు ఎంతో కృషి చేసిన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి, రేషన్ డీలర్ల రాష్ట్ర సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు దేవేందర్ రెడ్డి దంపతులను శుక్రవారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ అధ్వర్యంలో రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆయా మండలాల అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, షేకులు, ముజీబ్, అజయ్, నర్సింలు, పాపయ్య చారి, అజీమ్, నాయకులు నర్సోజి, సుజాతమ్మ, కృష్ణమూర్తి, కొండ శీను, రమేష్, గోవర్ధన్ రెడ్డి, రవి గౌడ్, శీను, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గిరిజన తండాల అభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే గిరిజన తండాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం శివంపేట మండల పరిధిలోని బిఖ్య తాండ, తుక్య తండా, గేమ్ సింగ్ తాండా, నాను తాండాలకు చెందిన పలువురు గిరిజనులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాలి అనిల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ తాను నాయకుడిని కాదని సేవకుడినన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండి పనిచేస్తానని సూచించారు. ప్రతి కార్యకర్త గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేస్తున్న సునీత రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీకి, నాయకులను మోసం చేసి, బీఆర్ఎస్‌లో చేరారన్నారు. అటువంటి నాయకులకు కార్యకర్తలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, లక్ష్మీకాంతం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు నర్సింగ్ రావు, అశోక్ గౌడ్, పాల్గొన్నారు.

ప్రభుత్వ పానాది స్థలంలో భవనాలు కడితే అడ్డుకుంటాం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో వెల్దుర్తి నుంచి మెదక్‌కు వెళ్లే రహదారి పక్కన గల సర్వే నంబర్ 23 32 పాత పానాది ప్రభుత్వ స్థలములో అక్రమంగా కట్టడాలు నిర్మిస్తే అడ్డుకుంటామని వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని విలువైన ప్రభుత్వ భూమి సర్వే నంబరు 23 32 పాత పనాది స్థలంలో గతంలో అక్రమంగా కట్టడాలు జరుపుతున్న ఎంపీటీసీ మోహన్ రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కట్టడాలను నిలుపుదల చేయాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా కట్టడాన్ని నిలుపుదల చేశారన్నారు. తిరిగి కట్టడాలు మొదలు పెడుతున్నారని తెలిపారు. ఇలాగే కొనసాగితే అడ్డుకొని గ్రామపంచాయతీ తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా కట్టడాలను విరమించి ప్రభుత్వం అభివృద్ధి పనులకు స్థలాన్ని కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్ మల్లేష్ శివ గౌడ్ యాదగిరి కృష్ణ మైసయ్య గోగుల కిష్టయ్య తదితరులున్నారు

మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలి

- పేట ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్: హరితహారం పథకం కింద ప్రతి గ్రామంలో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన రజిత(35) రోడ్డు ప్రమాదంలో మరణించారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న స్వామి భార్య రజిత మృతి చెందడంతో, తోటి గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి స్వామి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకురాలు బాలమణి, కార్మిక సంఘం నాయకులు ఆసిఫ్, ప్రవీణ్, తిరుమల్, రాజు, ఎల్లయ్య, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వరిలో మొగి పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-తొగుట

వరి పంటపై మోగిపురుగు ఆశిస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు.శుక్రవారం చందాపూర్ గ్రామంలో వరి పంట పొలాలను సందర్శించారు. వరి పొల ములలో మొగి పురుగు ఉధృతి గమనించారు. మొగి పురుగు నివారణకు తొలి దశలో అయినచో క్లోరన్తరనిలిప్రోల్ 0.4 గ్రా. గుళికలు ఎకరాకు 4 కేజీ లు, కార్తఫ్హైడ్రో క్లోరైడ్ 4 గ్రా. గుళికలు ఎకరాకు 8 కేజీలు వాడాలన్నారు.ఫైప్రోనిల్ గుళిక లు 6 కేజీ లు,కట్పహైడ్రోక్లోరైడ్ 50% ఎస్పీ అనె మందుని ఎకరాకు 400 గ్రాములు,క్లోరాంరనిప్రోల్ 18.5 యెస్.సి అనే మందుని 60.మీ.లీ ఎకరాకు, ఎసిఫేట్ 400 గ్రాములు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు నర్సింలు,వ్యవ సాయ అధికారి మోహన్,విస్తరణ అధికారి నవీన్, రైతులు సుదర్శన్, పడాల మహేష్ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ సేవల పట్ల అవగాహన



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక బస్సు డిపో ఆధ్వర్యంలో బస్సు సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందని బస్ విలేజ్ ఆఫీసర్లు నర్సింలు, ఆస ముత్యం, బోయ చంద్రమౌళి తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డు కార్యాలయంలో 7, 8, 9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామిలతో కలిసి ధర్మాజీపేట వార్డు ప్రజలకు బస్సు సేవలు, పాసుల వినియోగం, వాటి ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఆర్టీసీ అందిస్తున్న పీహెచ్ సి,స్టూడెంట్ బస్సు పాసులు, టీ 9 (60), టీ 9 (30) టికెట్లు,పెండ్లి, విహార యాత్రల కొరకు ప్రత్యేక ప్యాకేజీలు వంటి వాటిపై ప్రజలకు వివరించారు. ఆర్టీసీ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు పోసరిగల్ల రాజు, పలువురున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-నంగునూరు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంగునూరు మండలంలోని ఖానాపూర్ గ్రామంలో 37మంది లబ్ధిదారులకు స్ప్రింక్లర్ సెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక చొరవతో గ్రామ గ్రామాన రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మల్లేశం,తేలు శ్రీశైలం, భాస్కర్ రెడ్డి, యాదగిరి గౌడ్, గూడెపు కనకయ్య,అనిల్ యాదవ్, క్రాంతి యాదవ్, మల్లేష్ యాదవ్,రాజశేఖర్,రైతులు తదితరులుపాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన క్రియాశీలక నాయకులు మచ్చ బాబు, తుర్కపల్లి నాగరాజు, మచ్చ మహేష్‌తో పాటు 30 మంది కార్యకర్తలు మండల, మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, కొంపల్లి కరుణాకర్, వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, మచ్చ గణేష్, మచ్చ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధి నివారణకు ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఫైలేరియా వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం అందజేస్తున్న మాత్రలను వేసుకొని ప్రజలు సహకరించాలని 18వార్డు కౌన్సిలర్ అడ్డగట్ల కావేరి అంజి, సీనియర్ నాయకులు అడ్డగట్ల శేఖర్ అన్నారు. మంత్రి హరీశ్ రావు ఆదేశాలమేరకు జాతీయ ఫైలేరియా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 18వ వార్డ్ లో ఆల్బెండజోల్, డిఇసి మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోతే మల్లికార్జున్, బొంపల్లి కరుణాకర్, ఆశా వర్కర్ లక్ష్మి, నర్సింగ్ విద్యార్థినీలు పాల్గొన్నారు.


కనకయ్యను సన్మానించిన ముదిరాజులు



నవతెలంగాణ-మర్కుక్

ఇటీవల ముదిరాజ్ మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుగా మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవా రం మర్కుక్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగ సత్యనారాయణ ముదిరాజ్, దండు శ్రీనివాస్ ముదిరాజ్, దండు భరత్ కుమార్ ముదిరాజ్, పుట్ట సంజీవులు ముదిరాజ్, ఆరె నరేష్ ముదిరాజ్, లింగ భాస్కర్ ముదిరాజ్, తీగుళ్ల స్వామి ముదిరాజ్, లింగ దుకాణం భాస్కర్ ముదిరాజ్, కానమైన హనుమంతు ముదిరాజ్, తదితరులున్నారు.

ఇంటి నిర్మాణ స్థలాన్ని(ప్లాట్) పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలోని ఇంటి(ప్లాట్) నిర్మాణ స్థలంలో చెత్త, పిచ్చి మొక్కలు, వర్షపు నీరు నిలువ కుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థల యజమానులకు మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థలం అపరిశుభ్రంగా ఉంచిన యెడల పరిసర ప్రాంత వాసులకు అసౌకర్యంగా, అనారోగ్యకరంగా ఉంటుందని అట్టి స్థలాన్ని మునిసిపాలిటీ స్వాధీనం చేసుకుని చదును చేసి కమ్యూనిటీ పార్క్‌గా అభివృద్ధి చేయడం తోపాటు స్థల యజమానికి భారీ జరిమానా విధిస్తామని పేర్కొన్నారు.

నేడు పాత పెన్షన్ సాకార సభ

నవ తెలంగాణ-గజ్వేల్

పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర ముగింపు సభను ఈ నెల 12వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నామని సిపిస్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరకుల శ్రీనివాస్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్ తెలిపారు. జూలై 16వ తేదీ ప్రారంభించిన యాత్రను పాత పెన్షన్ సాకార సభ పేరుతో నిర్వహిస్తున్నామని తెలిపారు. .ఇప్పటికే 6 రాష్ట్రాలు నూతన పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ పథకం అమలు చేస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ చొరవ తీసుకుని పాత పెన్షన్ పథకం అమలు చేసి రెండు లక్షల ఇరవై వేల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తూ బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు అయిన ఉద్యోగుల సామాజిక భద్రత కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లక్షకు మంది పైగా హాజరు అయ్యే ఈ సభకు రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరు అవుతున్నారని తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య



నవతెలంగాణ-బెజ్జంకి

అనారోగ్య కారణాలతో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తలారివాని పల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం వెన్నంపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజు నర్సవ్వ వెన్నంపల్లిలోని స్థానికుల ఇండ్ల మధ్య గత కొద్ది సంవత్సరాలుగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ జీవనం సాగిస్తోంది. గురువారం రాత్రి సమయంలో గ్రామస్తులతో సాదకబాధలు పంచుకుంది. శుక్రవారం ఉదయం పశువుల పాక వద్ద ఉన్న వేపచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా స్థానికుడు రమేశ్ కాపాడేయత్నం చేసినప్పటికి ఫలితం లేకపోయింది. వృద్ధురాలు మృతి చెందడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.ఎస్ఐ నరేందర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.మృతురాలి కుటుంబ సభ్యుడు రాజు బాబు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.



అన్ని వర్గాల వారికి చేయూతనివ్వడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేయూతనందిస్తుందని మంత్రి హరీష్ రావు అన్నారు. గజ్వేల్ పట్టణంలో బీసీ బందు చెక్కులను శుక్రవారం మంత్రి హరీష్‌రావు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు మంత్రి హరీశ్ రావు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కులవృత్తులను ప్రోత్సహించేందుకు బీసీ బంధు చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ పథకంతో రూ.లక్ష గ్రాంట్ నియోజకవర్గ పరిధిలోని 351 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామన్నారు. వృత్తిని నమ్ముకుని ఆధారపడ్డ కులాలకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యంమన్నారు. గతంలో ఇలాంటి ఆర్థిక సహాయం లేదని ఇవ్వాల్సి వస్తే అప్పుగా ఇచ్చేవారన్నారు. దానికి బ్యాంకుల చుట్టూ తిరిగి షఉ్యరిటీ పెట్టి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.ఇప్పుడు ఎలాంటి ష్యూరిటీ లేకుండానే



ఉచితంగా రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. రాబోయే ఎన్నికల్లో మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేసి ఆయన రుణం తీర్చుకోవలసిన బాధ్యత గజ్వేల్ నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. బీసీ కులాల్లో అన్ని కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కుల వృత్తులను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు ప్రతి పల్లె స్వయం సమృద్ధి సాధించి పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలనే స్థాయికి చేరుకున్నాయన్నారు. ప్రభుత్వం యాదవులకు 75 శాతం సబ్సిడీతో గొర్రెలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తోందన్నారు. మాంసం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ నెం.1 గా నిలిచిందన్నారు.

గీత, చేనేత, మత్స్య కార్మికులకు ప్రమాద బీమా,

వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న ఆయా వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కల్పిస్తున్నదన్నారు. గౌడ సోదరులకు తాటి చెట్లపై పన్ను రద్దు చేయడమేకాక, పాత బకాయిలనూ మాఫీ చేసిందన్నారు.లైసెన్సు కాలపరిమితిని 5 నుంచి 10 సంవత్సరాలకు పెంచిందన్నారు.రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. చేనేత మిత్ర పథకం ద్వారా సబ్సిడీ కల్పిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ యాదిరెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పటేల్, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి,డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి,నాయకులు దేవి రవీందర్,ఉడెం కృష్ణా రెడ్డి,కరుణాకర్ రెడ్డి,జుబేర్,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

- సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

గ్రామ ప్రజలకు సేవ చేయడమే ముఖ్య ఉద్దేశ్యం సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఎల్లా రెడ్డిపేట గ్రామంలో రూ.15 లక్షల ఎన్ఆర్ఈజి యెస్ నిధుల ద్వారా సీసీ రోడ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరు వాత రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తాగు, సాగు నీటి కోసం అనేక సమస్యలు ఎదుర్కొన్నామని తెలిపారు.నేడు ప్రతి గ్రామంలో తాగునీటి కోసం మిషన్ భగీరథ, సాగునీటి కోసం కాళేశ్వరం ప్రాజె క్టులో బాగంగా రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు సీఎం కేసీఆర్ నిర్మాణం చేశారన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు తడి,పొడి చెత్తను వేరు చేసి కంపోస్ట్ ఎరువు



తయారు చేసేందుకు వీలుగా డంపింగ్ షెడ్లు నిర్మాణం,ప్రతి గ్రామంలో చెత్తను తరలించేందు ట్రాక్టర్ లను తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం సీసీ రోడ్లు నిర్మాణం,అభివృద్ధి పనులు చేస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితర లు ఉన్నారు.

అపోహలువద్దు.. బ్లడ్ క్యాన్సర్‌ను నయం చేయవచ్చు

- సీనియర్ హెమటాలజిస్ట్, బిఎంటి స్పెషలిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్



నవతెలంగాణ-సిద్దిపేట

క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్ రేట్లు 80-90 శాతం మించి వుంటుందని, బ్లడ్ క్యాన్సర్ నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అపోహలు వద్దని యశోద హాస్పిటల్ సోమాజిగూడ సీనియర్ హెమటాలజిస్ట్ బిఎంటి స్పెషలిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో బ్లడ్ క్యాన్సర్‌పై విజయం సాధించిన ప్రపంచ క్యాన్సర్ మాసం సందర్భంగా విజేతలతో బ్లడ్ క్యాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్‌లపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. బ్లడ్ క్యాన్సర్ వచ్చినవారు చికిత్స పొందిన తర్వాత మనలాగే పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్‌లు ఉన్నాయని, దేనినైనా నయం చేయవచ్చన్నారు. బ్లడ్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మెజారిటీ బ్లడ్ క్యాన్సర్‌లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సాల ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. కరీంనగర్, గజ్వేల్, సిద్దిపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులకు గతంలో నయం చేశామని, వారు ఇక్కడే ఉన్నారని, వారిని వివరాలు అడిగి తెలుసు కోవచ్చన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో బ్లడ్ క్యాన్సర్‌పై వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. నయం కాదని అపోహలు వద్దని, నయం కావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONBLE III Addl.JUNIOR CIVIL JUDGE AT:SANGAREDDY

OS. NO: 1854 of 20 22.

BETWEEN:
Chakali Suresh. .. Plaintiff
And
The thasildar & Others ...Defendents.

To,
To whom soeves its may Concern.
... Respondent No 3

Wheres the petitioner filed that OS.No. 1854 of 2022. to the Responedent No.3 in the Petition, on the filr Hon'ble III Addl Junior Civil Judge at Sangareddy Telangana State, and the said. Petitions now stands posted On 23/8/23. for your appearance.

Hence you are hereby informed to appear before the Hon'ble Principal Dist Judge at Sangareddy Telangana State on 23/8/23. at 10:30 am,either in person or though counsel failing which the matter will be decided as per law.

(By order of the court)

(G. Madhavi)
Advocate,
Sangareddy

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 5వ మహాసభలను సెప్టెంబర్ 4, 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్‌లు విద్యార్థులను కోరారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ లో మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం, అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులను సమీకరించి, సమరశీల పోరాటాలను ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని తెలిపారు. అధిక ఫీజు వసూళ్లను అరికట్టాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల, వార్డెన్ పోస్టు లను భర్తీ చేయాలని , విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, లా కాలేజీని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 800 పైగా కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేయడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలు భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలకు చర్చా వేదిక కానుందని తెలిపారు. ఈ మహాసభల కోసం విద్యార్థులు, ప్రజలు, మేధావులు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్ , జిల్లా నాయకులు షారుక్ , చింటూ, అజయ్, భాను, హరీష్, శ్రవణ్ పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 'కొండ భూదేవి గార్డెన్' లో ఈనెల 12న సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న "ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి) ఆవిర్భావ సభ"ను జయప్రదం చేయాలని డి.ఎస్.పి మండల ప్రచార కమిటీ నాయకులు చిట్టిపాక రాజు మహారాజు కోరారు. శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో డిఎస్పి ఆవిర్భావ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ హాజరవుతున్నట్లు, ఆయనకు స్వాగతం పలికేందుకు సుమారు 500 బైకులతో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనార్టీ ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.డి.ఎస్.పి నాయకులు జోగు అనిల్ మహారాజ్, జాలిగం స్వామి మహారాజ్,కొమ్మాట ప్రభాకర్,కొమ్మాట సాయి మహారాజ్,రవికాంత్ ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL DIST JUDGE, AT: SANGAREDDY

E.P.No 229 of 2021
in
ARC.No. 64 of 2020

Between:
M/S.Shri ram City Union Finance ltd,Sangareddy Branch, Rep.By its authorised signatory N.Srinivas, S/o.Abhireddy, Age:43 Years, Occ: Recovery Divisional Manager
..........Decree-Holder
And
Mohd Ali & Others
.... Judgement-Debtors

J.Dr No.3
1.M.Arjun, S/o.Peerappa, Aged :51 Years,Occ;Conductor,O/o.TSRTC BHEL Depot, R/o H.No2-24, Chowkanpally Village,Kangti Mandal, Sangareddy dist.

Sir,

Please take notice that the above Decree Holder finance company has filed a suit aganist you and jdr no 3 others, for recovery of many of Rs.1,46,729/- with costs and interest before the Hon'ble IV Addl Dist Judge, at: Sangareddy,the said matter posted for your appearance and counter if any, on 08-09-2023,at about 10-30 A.M.

Therefore you are hereby required to you attend before the Hon'ble IV Addl Dist Judge, Medak dist, at;Sangareddy, either personally or through your counsel on 08-09.2023,at about 10-30 A.M filling which matter will be decided in your absence. Hence this notice.

Place: Sangareddy
Date:11-08-2023

CH.BHOOPATHI
Advocates,Sangareddy.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE AT MEDAK

GWOP NO. 2 of 2023

BETWEEN:
Nunavath Ranjya @ Ranuja S/o. late Badya, Aged: 60n years, Occ: Agriculture, R/o. H. No. 2-75/A, Rahimguda village, Kowdipally Mandal, Medak District
.......Petitioner
AND
TO WHOM SO EVER IT MAY CONCERNED
.....Respondent

To
TO WHOM SO EVER IT MAY CONCERNED
......Respondent

WHEREAS the petitioner has instituted a Guardian Ship OP before this Hon'ble Court, accordingly this Hon'ble Court numbered the same as GWOP No. 2 of 2023, as the petitioner is grandfather of minors namely Nunavath Krishnapriya (DOB: 14-08-2012) & Nunavath Sai Danush (DOB: 31-03-2015), he acting as Guardian to them, as their parents Nunavath Ravinder, Nunavath Amrutha were died on 12-05-2023 due to motor vehicle accident. Except the petitioner in the above OP, there were no other persons to look after the minor child. And the case is further posted on 22-08-2023 for submission paper publication.

If any objections or obligations regarding the above matter, please approach before this Hon'ble Court on 22-08-2023 on before 10.30 AM. Otherwise the above case i.e., GWOP No. 2 of 2023 may decreed as prayed for.

Place: Medak
Date: 10-08-2023

BY THE ORDER DATED: 03-07-2023 OF THE THIS HON'BLE COURT

D. NANDU NAIK
Advocate

భవన నిర్మాణ పనులను పరిశీలించిన డీసీసీబీ చైర్మెన్



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని ముండ్రాయి గ్రామంలో జిల్లా సహకార అదనపు బ్యాంకు నిర్మాణ పనులను ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి పరిశీలించారు. ముండ్రాయి గ్రామంలో డీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్ పెట్టుటకు భవన నిర్మాణాలు ఎంత వరకు పూర్తయ్యాయి, ఏమేమి పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించారు. త్వరలోనే మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు. సిద్దిపేటలో రెండు చోట్ల నంగునూరు మండలంలో మరొకటి ఏర్పాటు కానుందని తెలిపారు. అనంతరం రైతుల సౌకర్యార్థం ముండ్రాయి గ్రామంలో పాలమాకుల సొసైటి ఆధ్వర్యంలో యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీ.ఈ.ఓ శ్రీనివాస్, పాలమాకుల సొసైటి చైర్మన్ మహిపాల్ రెడ్డి, ముండ్రాయి గ్రామ సర్పంచ్ కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదు

- 2024లో ప్రతిపక్ష పార్టీలు ప్రతిపక్షానికే పరిమితం
- జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో చెక్ డ్యాంకు నూతనంగా రూ.4.26 కోట్లతో చెక్ డ్యాం కాజ్వే నిర్మాణం కోసం ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థికశాఖ బడ్జెట్ ప్రవేశపెట్టడంతో చెక్ డ్యాం వద్ద సీఎం కెసిఆర్, హరీష్ రావు చిత్ర పటాలకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాలు, పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ ధూల్మిట్ట, మద్దూరు మండల అధ్యక్షులు మంద యాదగిరి, మేక సంతోష్ కుమార్,, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ళ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మి సాగర్, వంగ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ ముక్క కనకయ్య, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, మాజీ జడ్పీటీసీ నాచగోనిపద్మ వెంకట్ గౌడ్,బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బడుగు సాయిలు, సోషల్ మీడియా ఇంచార్జిలు పాకాల కిరణ్ కుమార్, ఎర్ర సాయి కుమార్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమానికి సీఎం కృషి



నవతెలంగాణ-గజ్వేల్

బీసీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బయ్యారం సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బయ్యారం గ్రామంలో బీసీలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి హరీష్ రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డిలు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బయ్యారం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. బీసీ సంక్షేమం తరుపున కుల వృత్తులను ప్రోత్సహించేందుకు బీసీ బందు పథకం ద్వారా లక్ష రూపాయల గ్రాంటును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులను ఎంతో ప్రోత్సహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి రవీందర్ రెడ్డి, బాబు మోహన్ తదితరులు పాల్గొన్నారు.


రెక్కల పురుగు నియంత్రణపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-మద్దూరు

నులి పురుగుల వలన పంటలలో మోగి పురుగు కాండం తొలుచు పొడుగు రెక్కల పొడుగు నియంత్రణపై రైతులకు ఏడిఏ రాధిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయ పల్లి గ్రామంలో బద్దిపడిగే వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద నులి పురుగుల ద్వారా వరి పంటలో కాండం తొలుచు పురుగు మందులు, కాలిపోయే విధానాన్ని రైతులకు వివరించారు. వరి పంటలు కాండం తొలుచు పురుగు మోగి పురుగు తాకిడి వల్ల దిగుబడులు తగ్గి పోతున్నాయని తెలిపారు. ఈ పురుగు నష్టపరిచే విధానంపై రైతాంగానికి అవగాహన సరిగా లేకపోవటం వల్ల కూడా దీనిని సమర్థవంతంగా నివారించలేకపోతున్నారన్నారు. కాండం తొలుచు పురుగు జీవిత చక్రంలో నాలుగు దశలుంటాయని తెలిపారు. అవి 1.గుడ్డు దశ, 2.లార్వా దశ, 3.ప్యూపా (కోశస్థ దశ), 4.రెక్కల పురుగు దశ. అయితే ఈ నాలుగు దశల్లో కూడా వీలైనంత వరకు ఈ పురుగు నివారణకు రైతులందరూ సమగ్ర చర్యలు తీసుకున్నట్లయితే దీనిని చాలావరకు నివారించి దిగుబడులు నష్టపోకుండా చేయవచ్చన్నారు. పురుగు వివిధ దశల్లో నివారించటంవల్ల దీని సంతతి ఎక్కువగా అభివృద్ధి కాకుండా చేయవచ్చని తెలిపారు. పురుగు ఒక జీవిత చక్రాన్ని పూర్తి చేసుకుని రెండో జీవిత చక్రంలో ప్రవేశించే సరికి 120-150 రెట్లు సంతతి వృద్ధి అవుతుంది పురుగుల ఉనికిని గమనించి, ఉధృతి బట్టి సమయానుకూలంగా సరైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్ రైతులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలి



- బీఎన్ఆర్ కెయస్ జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి

నవతెలంగాణ-జగదేవపూర్

జనగాంలో ఈ నెల 17వ తేదీన జరిగే వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని బీఎన్ ఆర్కే ఎస్ జిల్లా అధ్యక్షుడు భిక్షపతి కోరారు. స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 20 ఏళ్ల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోట అశయ్య, ఉపాధ్యక్షుడు ఇప్పా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పిట్టల ఎల్లేశ్ , కార్యదర్శి విష్ణు , జగదేవపూర్ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, మునిగడప గ్రామ అధ్యక్షుడు నారం రెడ్డి , చట్లాపల్లి అధ్యక్షుడు నర్సింలు , పిర్లపల్లి గ్రామ ఉపాధ్యక్షుడు రాజు , లింగారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షుడు రాజు, అలిరాజ్ పేట గ్రామ అధ్యక్షుడు దర్గయ్య కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌కు స్వాగతం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు విదేశీ పర్యటన ముగించుకొని సదేశానికి విచ్చేసిన సందర్భంగా పట్టణ కౌన్సిలర్లు, బీఆర్ ఎస్ నాయకులు నాయకులు లక్ష్మణ్ , వంగా తిరుమల్ రెడ్డి, సద్ది నాగరాజు రెడ్డి , పయ్యావుల ఎల్లం, సత్తిరెడ్డిలు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.

ప్రమాదకరంగా రహదారి

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామం నుండి మల్లంపల్లి గ్రామానికి వేసినటువంటి రోడ్డు చాలా ప్రమాదకరంగా మారిందని అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆయన తెగిపోయిన రోడ్డును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షానికి కొత్తగా పోసిన రోడ్డు మొత్తం కొట్టుకపోయిందని, నిత్యం రాకపోకలు ఉండే ఈ రోడ్డు ఇంతటి గుంతలు పడి కొట్టుకుపోయి నా కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. రూ. 85 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ రోడ్డు వర్షానికి కొట్టుకుపోవడం చూస్తుంటే కాంట్రాక్టర్లు ఎంతటి నాణ్యత పాటించారో అర్థమవుతుందన్నారు. రోడ్డు చుట్టుపక్కల పెద్ద పెద్ద రంధ్రాలు పడ్డా కనీసం అధికారులు కన్నెత్తి కూడా చూసింది లేదన్నారు. ఇదే కాకుండా అక్కన్న పేట మండలంలోని చాలా గ్రామాల్లో రోడ్లు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రజలు సమస్యల పాలు అయితే కానీ అది కారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోరా అని ప్రశ్నించారు.. వెంటనే కొట్టుకుపోయిన రోడ్లను సరిచేయాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఇంద్రమ్మ తోబుట్టు ఫిక్స్డ్ బాండ్ అందజేత

- కత్తి కార్తిక గౌడ్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



దుబ్బాక మండలం గంభీర్‌పూర్ గ్రామంకు చెందిన గట్టు అఖిల నాగరాజు దంపతులకు ఇటీవల ఆడబిడ్డ జన్మించింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ శుక్రవారం దంపతులను కలిసి రూ.5వేల ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ అందజేశారు. ఈ సందర్భంగా కత్తి కార్తిక గౌడ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆడపిల్ల బరువు కాదు, ఆడపిల్ల బహుమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త దేవి రెడ్డి (దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్),దేవా గౌడ్, జింక కనకయ్య (మాజీ ఎంపీటీసీ), టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాసరావు, మిద్దె భూపాల్ గౌడ్ (సిద్దిపేట్ జిల్లా సేవాదళ్ కార్యదర్శి) ఐరేని సాయితేజ గౌడ్, ఎండీ బరకత్ అలీ, అదిల్, ఇలియాస్, అలీ,షారూఖ్, మొహిసిన్, రమాకాంత్ తదితరులు ఉన్నారు.

ఓపెన్ స్కూల్ గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-ములుగు: ఓపెన్ స్కూల్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగన్నగూడలో జిల్లా ఓపెన్ స్కూల్ డిసి వెంకటస్వామి శుక్రవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసినవారు నిరుద్యోగులు గృహిణులు వివిధ కంపెనీలకు వెళ్లే కార్మికులు ఉన్నత చదువులు చదువుకోలేక , ప్రస్తుతం చదువుకోని వారు అందరూ ఓపన్ స్కూల్ అడ్మిషన్ కి అర్హులని తెలిపారు. సింగన్నగూడ పాఠశాల కోఆర్డినేటర్ ఏ వెంకటరాములు మాట్లా డుతూ పాఠశాలలో ఆగస్టు 30 తేదీ లోగా తగిన ధ్రువ పత్రాలతో పాఠశాలకు వచ్చి అడ్మిషన్ పొందవచ్చని తెలియజేశారు. పూర్తి వివరాలకు అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లును 9441301001, 6303288491 సంప్రదించి అడ్మిషన్లు పొందాలని తెలిపారు . ఉపాధ్యాయులు శ్రీనివాస స్వామి, కూచిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,వెంకటేశ్వర్లు ప్రభాకర్ రెడ్డి ,వెంకట నరసింహారెడ్డి, గంగయ్య ,రమేశ్,ప్రమీల ఖదీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు బీఆర్ఎస్ నేతల సన్మానం

నవతెలంగాణ-దుబ్బాక



ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన దుబ్బాక తహశీల్దార్ జీనుక జయంత్‌ను శుక్రవారం బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంఘం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం తహశీల్దార్ జయంత్‌ను శాలువా కప్పి సన్మానించారు. నాయబ్ తహసీల్దార్ సందీప్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి ఉన్నారు.

చెక్ డ్యాం నిర్మాణంతో రైతులకు మేలు

- చెక్ డ్యాం నిర్మాణానికి 2.28 కోట్ల నిధులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు హర్షం
- సీఎం, మంత్రి, ఎంపీ ల చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

నగరం గ్రామ శివారులోని చిన్నవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణంతో రైతులకు మేలు జరుగుతుందని , ఆ చెక్ డ్యాం నిర్మాణానికి రూ.2.28 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అక్బర్ పేట్ భూంపల్లి మండలం పరిధిలోని నగరం గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రవీందర్ మాట్లాడుతూ చెక్ డ్యాం నిర్మాణంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం నింపడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.' రాబోయే ఎన్నికల్లో కొత్త ప్రభాకర్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నగరం గ్రామ అధ్యక్షులు తిరుపతి గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జీడిపల్లి కిషన్, రైతు కమిటీ డైరెక్టర్ సిద్ధి రాములు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, మాజీ గ్రామ అధ్యక్షులు, రైతులు, ప్రజలు, సోషల్ మీడియా, యువజన విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు.

ముదిరాజ్ హక్కుల కోసం ఐక్య పోరాటం

- నియామక పత్రాలు అందజేస్తున్న ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రంగం

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



ముదిరాజ్ హక్కుల కోసం ముదిరాజులందరు సమైక్యంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు తుపాకుల బాల్ రంగం అన్నారు. శుక్రవారం సిద్దిపేట వివేకానంద కాలనీలో జరిగిన ముదిరాజ్ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ఆయా మండలాలకు సంబంధించిన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో పర్యటించి ముదిరాజ్ కులస్తుల సమస్యలను తెలుసుకుని నివేదిక తయారుచేసి ముఖ్యమంత్రికి అందజేస్తామన్నారు. బండ ప్రకాష్ అనాలోచిత నిర్ణయాల వల్లనే ముదిరాజ్ మహాసభకు రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతానికి జగన్మోహన్ స్థాపించిన ముదిరాజ్ సంఘంలో జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ అదే సంఘానికి సంబంధించి సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాలకు సంబంధించి అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఏ పార్టీలతో సంబంధం లేకుండా ఈ ముదిరాజ్ సంఘం కొనసాగుతుందని కేవలం ముదిరాజు హక్కుల కోసం మాత్రమే పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల కిషన్, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు సిద్ధిరాములు, ఆయా మండలాల అధ్యక్షులు ఏదుల నర్సింలు పిల్లి నారాయణ పడిగే లింగం ,శ్రీకాంత్ నాయకులు మల్యాల బాలరాజు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

నవతెలంగాణ-నంగునూరు



మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ , సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతలు సూచించారు. శుక్రవారం నంగునూరు మండలం వెంకటాపూర్, నర్మెట, మగ్దుంపూర్, అప్పలాయ చెరువు గ్రామాల్లో మంత్రి హరీష్ రావు ఆదేశానుసారం మహిళలకు రుతు ప్రేమపై అవగాహన సదస్సులు నిర్వహించారు. నర్మెటలో జరిగిన సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్, సిద్దిపేట పోలీస్ కమిషనర్‌లు మాట్లాడారు. డాక్టర్ శాంతి కుమారి మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని, పలు ఆరోగ్య సంరక్షణ చర్యల గురించి వివరించారు. అనంతరం మహిళలకు సిలికాన్ కప్స్, క్లాత్ ప్యాడ్స్ మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ టీసీ తడిసిన ఉమా, జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకి దేవి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వేల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి , సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ ,ఆయా గ్రామాల సర్పంచులు రేకులపల్లి భాగ్యలక్ష్మి, ఎం.డీ.అజీజ్, మయోజు పద్మ,గట్టు మల్లవ్వ ఎంపీటీసీ శనిగరం బాబు, పంచాయతీ సెక్రెటరీలు, వెలుగు సీసీలు , సిఎలు, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎంలు, ఆశాలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళలు పాల్గొన్నారు.

దుబ్బాక-ధర్మాజీపేట బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్సు డిపో నుంచి ధర్మాజీపేట వార్డు వరకు రూ.56 లక్షల (ఎస్.డి.ఎఫ్ నిధులు) వ్యయంతో నూతనంగా నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు రెన్యువల్ పనులు శుక్రవారం మొదలైనట్లు 7,8,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్,బత్తుల స్వామి తెలిపారు. జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో ఈ బీటీ రోడ్డు రెన్యువల్ పనులు మంజూరైనట్లు చెప్పారు. ఏళ్ల తరబడి గుంతలతో ఇబ్బందులు పడుతున్న తమ ధర్మాజీపేట వాసులకు అవస్థలు తప్పనున్నాయన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డి లకు ధర్మాజీపేట 7 ,8 ,9 వార్డుల కౌన్సిలర్లు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూర్తి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



కుట్టు మిషన్‌లో శిక్షణ పొంది మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థిక అభివృద్ధి సాధించాలని డిపిఓ దేవికా దేవి అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలంలో జరుగుతున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మహిళలకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం గ్రామంలో డ్రైడే కార్యక్రమంలో పాల్గొని ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ తన్నీరు రేణుక శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన సత్రం భూమిపూజకు ఆహ్వానం

నవతెలంగాణ-మర్కూక్



యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సెప్టెంబరు 06 తేదిన ముదిరాజుల అన్నదాన సత్రం భూమిపూజ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. శుక్రవారం ముదిరాజ్ కళ్యాణ మండపం అన్నదాన సత్రం నిర్మాణకర్తలు బండారి నారాయణ ముదిరాజ్ ,నరసింహులు ముదిరాజ్ , మర్కుక్ గ్రామంలో సంఘ పెద్దలను భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లింగ సత్యనారాయణ ముదిరాజ్ , లింగ భాస్కర్ , ఈ కార్యక్రమంలో దండు శ్రీను, దండు భరత్ ముదిరాజ్, తిగుళ్ల స్వామి ముదిరాజ్, లింగ కిష్టయ్య ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్ ,తదితరులున్నారు.

ఖాళీల భర్తీలో అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

నవతెలంగాణ - సిద్దిపేట



కేజీబీవీ, యు ఆర్ ఎస్ పాఠశాలల్లో కాళీ ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి 1: 3 రేషియో లో ఎంపిక కాబడిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎంఆర్సి భవనంలో అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించినట్లు తెలిపారు. 36 ఖాళీల కి అభ్యర్థుల వెరిఫికేషన్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు రంగనాథ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సహకారంతో బోరు మంజూరు

నవతెలంగాణ -దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9 వ వార్డులో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో నూతనంగా బోరును మంజూరైందని కౌన్సిలర్ బత్తుల స్వామి తెలిపారు. శుక్రవారం ధర్మాజీపేటలో ఆయన మాట్లాడు తూ, 9 వ వార్డులోని ఎస్సీ కాలనీలో గత కొంతకాలంగా తీవ్ర నీటి ఎద్దడి సమస్య ఉందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి దృష్టి తీసుకెళ్లామన్నారు.అడిగిన వెంటనే స్పందించిన ఎంపీ ప్రభాకర్ రెడ్డి నూతన బోరును మంజూరు చేయించారని తెలిపారు. ఎంపీ సహకారంతో 9వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు రవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు కాజీపురం దుబ్బరాజం, జనగామ మల్లేశం,కాస్తి కనకయ్య, కిష్టారెడ్డి, వెంకటస్వామి, తుపాకీ స్వామి, విఠోబా,పలువురున్నారు

బీసీ బంధు లబ్ధిదారులకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్కుక్ఫ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల వృత్తుల అభివృద్ధికి బీసీ బంధు ద్వారా రూ.లక్ష చెక్కులను అందజేయడం జరిగుందని బీఆర్ఎస్ మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామాలకు 33 మందికి లబ్ధిదారులకు గజ్వేల్ ఓ ప్రవేటు పంక్షన్ హల్ లో మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తో కలసి అందజేశారు. ఆయాగ్రామాల సర్పంచులు,నాయకులు, తదితరులున్నారు

ప్రీమియర్ లీగ్ సీజన్ 3 డ్రెస్ కోడ్ టీ షర్ట్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మెదక్

ప్రీమియర్ లీగ్ సీజన్ 3 డ్రెస్ కోడ్ టీ షర్ట్‌ను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రతి సీజన్‌లాగే ఈ సీజన్ సైతం వెస్లీ ప్రీమియర్ లీగ్ ను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి స్పాన్సర్ చేశారు. వెస్లీ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 ఆగస్టు 12,13 శని, ఆదివారాల్లో మెదక్ పట్టణంలోని వెస్లీ స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అవెంజర్స్, వారియర్స్ రైసింగ్ స్టార్స్, ట్రోఫీ ఫైటర్స్ టీం కెప్టెన్‌లు సంజీవ రాయుడు, అభి, శ్రీకాంత్, సాయి తదితరులు ఎమ్మెల్యే దంపతులకు అభినందనలు తెలియజేశారు.

తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం



నవ తెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం మల్లు పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆరు మాట్లాడుతూ మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంకి చెక్ డాం నిర్మాణం కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినందుకు రైతుల పక్షాన ప్రత్యేకంగా మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు చంద్రయ్య, రాజు, మాల మల్లేశం, రామ్ రెడ్డి, అరుణ్, స్వామి , శేఖర్ రైతులు నారా గౌడ్ దుర్గయ్య రాజయ్య లచ్చయ్య తోపాటు గ్రామంలోని టిఆర్ఎస్ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తా

నూతన తహసీల్దార్ ప్రభుదాస్



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల నూతన తహసీల్దార్‌గా మన్నే ప్రభుదాస్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎం.అర్.ఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎవరికైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా ఇబ్బందులు కలిగినా, వ్యవసాయ భూముల విషయంలో ఇబ్బందులు కలుగుతున్నా, రెవెన్యూకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టి కి తేవాలని కోరారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల ప్రజలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, ప్రజలు కూడా తమ తోడ్పాటు అందించాలని తహసీల్దార్ ప్రభుదాస్ కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్ ప్రభుదాస్‌కు జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, నార్సింగి సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, ఎంపీటీసీ ఆకుల సుజాత గౌడ్, మాజీ వైస్.ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్ లు శాలువా తో సన్మానించారు.

ఆర్టీసి సేవలపై అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-చిన్నకోడూరు

సొంత వాహనం కన్నా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖప్రదం అని రాముని పట్ల గ్రామ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సిద్దిపేట డిపో పరిధిలోని రామునిపట్ల గ్రామంలో టిఎస్ఆర్టిసి కల్పిస్తున్న సేవలపై గ్రామ సర్పంచ్ నేతృత్వంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసి కల్పిస్తున్న టికెట్స్, వికలాంగులు, విద్యార్థులకు మొదలగు వర్గాలకు ఇస్తున్న రాయితీల గురించి సిద్దిపేట డిపో అసిస్టెంట్ మేనేజర్(చీఫ్ ఇన్స్పెక్టర్) మహేశ్వరి వివరించారు. వివాహాలకు, విహార యాత్రలకు సురక్షిత ప్రయాణం కోసం తక్కువ ధరకే ఆర్టీసి బస్సులు, సరుకు రవాణా కోసం కార్గో సేవలని బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజిటింగ్ కార్డులు ఇచ్చి అవసరమైన ఎడల నేరుగా ఫోన్ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట డిపో బస్ పాస్ ఇంఛార్జి బాలకిషన్, విబిఒ రవికుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-ములుగు

జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి రావాలని మంత్రి హరీష్ రావును తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా ఆహ్వానించారు. గజ్వేల్ లో మంత్రి పర్యటనలో భాగంగా జుబేర్ పాషా మంత్రిని ఆహ్వానించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఆయన తెలిపారు.

ఓటరు జాబితా తయారీలో బిఎల్ఓల పాత్ర కీలకం



జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

నాణ్యమైన ఓటర్ జాబితా తయారీలో బిఎల్ఓల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్‌లో ఓటర్ జాబితా తయారీ ఆగష్టు 21న ముసాయిదా ప్రచురణలో భాగంగా బిఎల్ఓ లు, సూపర్ వైజర్లతో మెదక్ నియోజకవర్గ స్థాయి శిక్షణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. బిఎల్ఓల పరిధిలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరుని కచ్చితంగా ఓటర్ నమోదు చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. 19 సంవత్సరాలు నిండిన ఓటర్ నమోదు 3 శాతం కంటే అధికంగా నమోదు చేయాలన్నారు. మహిళలు పెళ్లి చేసుకొని ఇతర గ్రామాలకు వెళ్లినా ఆ గ్రామాలలో ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ నమోదుకు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పతాకానికి ఎటువంటి సంభందం లేదని తెలిపారు. 18-19 సంవత్సరాలు నిండిన ఓటర్ల నమోదు తక్కువగా ఉన్నందున ఇంటింటి సర్వే చేయాలన్నారు. ఇతర ప్రాంతాలకు ఉపాధి కొరకు వెళ్లిన ఓటర్లను జాబితా నుంచి తొలగించవద్దని ఆదేశించారు. రాజకీయ ఒత్తిళ్లతో ఓటర్ల జాబితా నమోదు చేయరాదని బిఎల్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమమంలో అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఆర్డర్ కాపీల పంపిణీ సమంజసం కాదు

ఓటాబందీ వీఆర్ఏల రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు చందా రాజు



నవ తెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల క్రమబద్ధీకరణలో అత్యుత్సాహం చూంస్తూ అర్ధరాత్రి ఆర్డర్ కాపీలను పంపిణీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఓటబందీ వీఆర్ఏల రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా రాజు అన్నారు. వీఆర్ఏల వ్యవస్థను రద్దుచేసి ఇతర శాఖలకు బదులాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి 81,85 జీవోలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి ఈ జీవోలు జారీ చేయక ముందుకు ఏ విధంగా వీఆర్ఏ వ్యవస్థ కొనసాగు తుందో అదే పాత పద్ధతిలో కొనసాగించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిం చింది. కోర్టు తీర్పును చూసి ప్రభుత్వం హుటాహుటిన రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసి గురువారం అర్ధరాత్రి వరకు తహసిల్దార్ కార్యాలయాల్లో ఆయా గ్రామాల అసల్దారు వీఆర్ఏలకు ఆర్డర్ కాపీలు అందజేశారు. కోర్టు ఉత్తరాలను కూడా బెకాతరు చేస్తూ రాత్రికి రాత్రే 9వ తేదీ వెంటనే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి బదలాయించిన స్థానంలో ఉద్యోగంలో జాయిన్ కావాలని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు 23 వేల మంది కోసం ఐదు లక్షల మంది ఓట బందీ వీఆర్ఏలకు ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రవీణన్నదే గెలుపు ..! గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ-అక్కన్నపేట

పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమంలో భాగంగా అక్కన్నపేట మండలం కన్నారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంబగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. జాగ ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5 లకలు ఇంటి నిర్మాణానికి అందిస్తామని, అంతేకాకుండా రూ.500లకే గ్యాస్, వికలాంగుల వృద్ధుల వితంతువులకు రూ.4వేల పెన్షన్, పంటలకు మద్దతు ధర, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల చందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వామి రెడ్డి, రాంబాబు నాయక్, కన్నారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ ఓపి రిజిస్ట్రేషన్లలో దుబ్బాక ఆసుపత్రి మొదటి స్థానం



నవ తెలంగాణ-దుబ్బాక

అవుట్ పేషంట్ (ఓ.పి) సేవల ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి మొదటి స్థానంలో నిలిచిందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో వారు మాట్లాడారు .ఆగస్టు నెలలో 2831-అవుట్ పేషంట్లు, 2649-డాక్టర్ రిస్క్రిప్షన్ల ఆన్ లైన్‌లో నమోదు చేయడం వల్ల 94 శాతంతో రాష్ట్రంలోనే దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి మొదటి స్థానంలో నిలిచిందని వివరించారు. ఆస్పత్రికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాలన్నారు. ఆధార్ నంబర్ తో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయడం వల్ల రాష్ట్రంలో ఏ ఆసుపత్రిలో చేరినా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయగానే తమ ఆరోగ్య వివరాలు తెలుస్తాయన్నారు. దీంతో త్వరితగతిన వైద్య సేవలు అందుతాయని చెప్పారు.ఈ సందర్భంగా ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్ సిబ్బందికి డా. హేమరాజ్ సింగ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇదే ఆసుపత్రిలో పనిచేస్తున్న హెడ్ నర్స్ అరుంధతి పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది.

మహిళల రక్షణ చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

మహిళలు, బాలికల రక్షణకు ఉన్న చట్టాలపై చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి అవగాహన కల్పించారు. చేర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో శుక్రవారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ సీపీ శ్వేత ఆదేశాల మేరకు బాలికలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. చట్టాల్లో భాగంగా బాల్య వివాహాల వలన ఎదురయ్యే పరిణామాలు,ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సోషల్ మీడియా వలన కలిగే పరిణామాల గురించి వివరించారు. సైబర్ నేరాలైనా ఆన్లైన్ మోసాలు,ఆన్లైన్ లోన్ న్యూడ్ కాల్స్ గురించి వివరించారు. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి,షీ టీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజు భార్గవి, అధ్యాపకులు, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

డిఈసి మాత్రలు వేసుకోవాలి

నవతెలంగాణ-తొగుట : బోధకాలు వ్యాధి నివారించడానికి ప్రతి ఒక్కరూ డిఈసి మాత్రలు తప్పనిసరి వేసుకోవాలని డాక్టర్ సుభాషిణి తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో అంగన్వాడీ, ప్రాథమిక,ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థు లకు పైలెరియా నివారణ మాత్రలు (ఆల్బెండజోల్, డిఈసి మాత్రలు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్ల పైబడిన వారందరు ఈ మాత్రలు వేసుకోవాలని ఆగస్టు 13 నుంచి 25వ తేదీ వరకు గృహ సందర్శన ద్వారా ప్రతి ఒక్కరికి ఈ మాత్రలు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు మధు,ఉపాధ్యాయ బృందం, ఏఎన్ఎం లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు జ్యోతి, స్వప్న, వీణా, ఆశా కార్యకర్తలు యాదమ్మ,భాగ్యలక్ష్మి, వినోద తదితరు లు ఉన్నారు.మండల మాత్రల పంపిణీ చేశారు.

మేరీ మిట్టీ-మేరాదేశ్

నవతెలంగాణ-ములుగు : మండలం కేంద్రంలోని అటవీ కళాశాల , పరిశోధన సంస్థ (ఎఫ్.సి.ఆర్.ఐ)-హైదరాబాద్ లోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'మేరీ మిట్టీ-మేరాదేశ్' (నా దేశం-నా మట్టి) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు, అనంతరం భారత దేశ అభివృద్ధి కోసం పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు 'మేరీ మిట్టీ-మేరాదేశ్' కార్యక్రమం ద్వారా దేశం కోసం తమ ప్రాణాల్ని త్యాగం చేసిన అమర జవాన్లను స్మరించుకుంటూ, గౌరవించుకుంటూ మొక్కలు నాటి, ప్రతిజ్ఞ చేశామన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ఎస్.శ్రీనిధి, అధ్యాపకులు డాక్టర్ రీజ, డాక్టర్ అర్జున్, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గుంతలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వర్గల్ : ప్రమాదవశాత్తు పిల్లర్ గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నాచారం గ్రామంలో జరిగింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాచారం గ్రామానికి చెందిన బండ్ల శ్రీనివాస్ (30) స్రవంతి దంపతులకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. శ్రీనివాస్ సెంట్రింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్దిరోజులుగా దంపతులిద్దరికి గొడవలు జరుగుతున్నాయి. శ్రీనివాస్ బుధవారం రోజున బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. రెండు రోజులుగా అతని ఆచూకీ తెలియలేదు. శుక్రవారం ఉదయం నాచారం గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న పిల్లర్ గుంతలో శవమై కనిపించాడు. అది గమనించిన స్థానికులు వారి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. పిల్లర్ గుంత చుట్టూ గడ్డి ఉండడంతో గుంత కనిపించకపోవడంతోనే ప్రమాదవశాత్తు గుంతలో పడిఉండవచ్చని కుటుంబ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృతుడి తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్ ఐ విజయభాస్కర్ తెలిపారు.

చికిత్స పొందుతూ దాబా యజమాని మృతి

నవ తెలంగాణ - దౌల్తాబాద్ : చికిత్స పొందుతూ దాబా యజమాని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇందుప్రియల గ్రామంలో చోటు చేసుకుంది స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తోట కుమార్ (36) దాబా కోసం చేసిన అప్పులు తీర్చలేక ఈనెల తొమ్మిదో తేదీన గుర్తులేని పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆగస్టు 10 ఉదయం మిత్రుడు సంగీతం సాయిరాం గౌడ్ తన మిత్రులు కలిసి వెళ్లి చూసేసరికి మృత్యువుతో పోరాడుతున్న విషయం తెలుసుకొని వైద్యం కోసం వైద్యం కోసం 108 వాహనం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వెంటనే వైద్యుల సలహా మేరకు గాంధీ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు మృతుడి తల్లి తోట అమృత ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.